నమ్మకమైన
పాతదంపుడుబియ్యం
పాతమరబియ్యంనకు
శ్రీవిజయరైస్ కంపెనీ
గవర్నరుపేట విజయవాడ

Regd. No. M. 1118

సంపుటం 49 సంచిక 277

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

రోజ్ దర్బార్
బత్తీలు
సువాసన ప్రసిద్ధిగాంచినవి
N.K. SUBBIAH SETTY & SONS
KOKILA BUILDING, BANGALORE-2

గురువారం 10-1-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

దేశంలో విమాన బలాన్ని అభివృద్ధిచేసే మార్గాల పరిశీలన

ఈ 14-న ఢిల్లీకి అమెరికా రక్షణశాఖ సహాయమంత్రి శ్రీ బుండీ రాక

బ్రిటిష్ అమెరికన్ వైమానిక బలాధిపతులు కూడా వచ్చే అవకాశం: యుద్ధసామగ్రి కర్మాగారాల స్థాపనపట్ల శ్రద్ధ

న్యూఢిల్లీ, జనవరి 9 :

అమెరికా రక్షణశాఖ సహాయమంత్రి శ్రీ విలియం పి. బుండీ ఈ నెల 14-న ఢిల్లీకి వస్తున్నారు. ఢిల్లీలో ఆయన రెండురోజులు వుండి, మంత్రులతోను, సైనికాధికారులతోను మంతనాలు సాగిస్తారు.

శ్రీ బుండీ ఢిల్లీలో వుండే కాలంలోనే, అమెరికానుంచి బ్రిటన్‌నుంచి వైమానికబల ప్రతినిధులుకూడా రానున్నట్లు తెలుస్తున్నది. భారత విమాన బలాన్ని "పటిష్ఠం" చెయ్యడం విషయమై వీరు ఇక్కడ చర్చలు సాగిస్తారు.

ఢిల్లీలో జరిగే ఈ చర్చల్లో ఈ విమాన బలవ్యవహారాలేగాక, చైనా దురాక్రమణను ఎదుర్కొనేందుకు అవసరమైన దీర్ఘకాలిక ఆయుధ సహాయంపై గూడా సమాలోచనలు జరగగలవని తెలుస్తున్నది.

ఇప్పుడు శ్రీ బుండీ భారత ప్రయాణం అతి ప్రముఖమైన విషయంగా భావించబడుతున్నది. ఈయన అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీ ప్రధాన సలహాదార్లలో ఒకరు. అంతేగాక అమెరికా రక్షణ వ్యూహంలో అంతర్జాతీయ భద్రతా వ్యవహారం అంతా ఈయన పరంగా నడుస్తున్నది. ఈమధ్య బహామాలో శ్రీ కెనెడీ, శ్రీ మాక్మిలన్‌లు భారత దేశానికి ఆయుధ సహాయంపై జరిపిన చర్చలలో శ్రీ బుండీ గూడా పాల్గొన్నారు.

ఇంతవరకు అమెరికానుంచి ఆయుధ సహాయం ఆదేశంలో తయారైంది వస్తూంది. అమెరికా అధ్యక్షుని అధికారం క్రిందవున్న సామగ్రి సరఫరా చేయబడుతున్నది. ఇంతకన్నా ఎక్కువ సహాయం జరగాలన్నా, దీర్ఘకాలిక సహాయం జరగాలన్నా, అమెరికా పార్లమెంటు అమోదాన్ని అధ్యక్షుడు శ్రీ కెనెడీ పొందవలసి వుంటుంది. ఇంతవరకు ఈ దీర్ఘకాలిక సహాయం వ్యవహారం సరిగ్గా తేలలేదు. బ్రిటన్ అమెరికా దీన్ని తేల్చుకోవలసి వుంది. అందువల్ల ఈ విషయంలో అమెరికా ప్రభుత్వం ఇంకా కాంగ్రెస్‌ను కదపలేదు.

అయితే ఈ సహాయం విషయంలో భారత దేశం చైనా భారీ ఏమో స్పష్టంగావుంది. అమెరికా నుంచి భారతదేశం అల్పకాలిక సహాయాన్ని కోరుతున్నదని. ఈ సహాయంగూడా ఆయుధ నిర్మాణ కర్మాగారాల స్థాపన రూపంలో జరిగితే బాగుంటుందని భావిస్తున్నదని పరిశీలకులు పేర్కొంటున్నారు.

ఈ విషయాన్నిగూర్చి అమెరికా ఇప్పుడు గట్టిగా ఆలోచిస్తున్నది.

మొత్తంమీద ఈ సహాయం దీర్ఘకాల ప్రాతిపదికను జరిగినా, అల్పకాలిక ప్రాతిపదికను జరిగినా, లేక రెండు పద్ధతులుగా జరిగినా, ఒక్క ఆయుధాలను సరఫరా చేయడం రూపంలోనేగాక, ఆ ఆయుధాలను భారతదేశంలో తయారు చేసుకునేందుకు తగిన శక్తి ఏర్పడేట్లుగా గూడా జరగాలని భారతదేశం కోరుతున్నది. —నాఫెన్]

భారత్‌కు త్వరలో జనరల్ క్లే బృందం సభ్యులు

న్యూఢిల్లీ, జనవరి 8: అమెరికా ఆర్థిక, సైనిక సహాయ కార్యక్రమాలను పరిశీలించటానికిగాను, అధ్యక్షుడు కెనెడీ, జనరల్ క్లే నాయకత్వాన నియమించిన సంఘం సభ్యులు కొందరు భారతదేశానికి త్వరలో వస్తారు. ఈ సంఘం మార్చి ఆఖరున అధ్యక్షునికి తన నివేదికను సమర్పిస్తుందని భావిస్తున్నారు.

ప్రణాళికా సంఘంతో శ్రీ బెల్ చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 8: అమెరికా అంతర్జాతీయ అభివృద్ధివంతమేనేజింగ్ డైరెక్టర్ శ్రీ డేవిడ్ బెల్, నేడు ప్రణాళికాసంఘ సభ్యులను కలుసుకొని 75 నిముషాలసేపు చర్చలు జరిపారు. ప్రాజెక్టు తయారీకి, తయారైన ప్రాజెక్టు ఆచరణకు కావలసిన విదేశీ ద్రవ్యం లభించటానికి మధ్య యిప్పుడు జరుగుతున్న జాప్యాన్ని తగ్గించటంలో కొన్నిపద్ధతులను రూపొందించే విషయమై వీరు ముఖ్యంగా చర్చలు జరిపారు.

కొన్ని ప్రాజెక్టులు అనుకున్న గడువుకు పూర్తిగాకపోవటానికి కారణం, విదేశీ ద్రవ్యం లభ్యం అయ్యేదీ, లేనిదీ తెలియకపోవటమేనని ప్రణాళికాసంఘం సభ్యుడు శ్రీ టక్లోక్‌సింగ్, శ్రీ బెల్‌కు చెప్పినట్లు తెలుస్తున్నది. కేటాయింపులకు, ఒడంబడికలుసంతకాలు కావటానికి కొంత వ్యవధికావాలనీ, దీనితో నిర్ణీత గడువుకు ప్రాజెక్టు పూర్తికావటానికి వీల్లేకుండా ఉన్నదనీ ఆయన సూచించారు.

ఈ ఆలస్యాన్ని తగ్గించటం సాధ్యమేనని కూడా ఆయన తెలిపారు.

ప్రస్తుత అసాధారణ పరిస్థితికి ముందే క్లిష్టంగా ఉన్న భారత విదేశీ ద్రవ్యపరిస్థితి యిప్పుడు మరింత విషమంగా తయారైన విషయాన్ని శ్రీ బెల్ గుర్తించారు. ప్రణాళికలోని పారిశ్రామిక, వ్యవసాయిక విభాగాలలో చేస్తున్న సవరణలను ప్రణాళికా సంఘం సభ్యులు ప్రముఖులు శ్రీ టి. యస్. సింగ్, శ్రీమన్నారాయణ్‌లు, ఆయనకు వివరించారు.

రక్షణ, అభివృద్ధి కార్యక్రమాలు ఏకకాలంలో అమలుజరుగవలసిన ఆవశ్యకత గురించి శ్రీ బెల్ నొక్కిచెప్పినట్లు తెలుస్తున్నది.

మిగ్ విమానాలు

ఒకటి రెండు వారాల్లో బొంబాయికి దిగుమతి

న్యూఢిల్లీ, జనవరి 9: భారత్‌కు ఇవ్వవలసిన మిగ్ విమానాలను రష్యా ఓడలకు ఎత్తిందని, అవి ఈ వారంలోనో, వచ్చే వారంలోనో బొంబాయి రేవులో దిగబోతున్నాయని తెలుస్తున్నది.

రష్యాలో శిక్షణ పొందడానికి పోయిన భారత వైమానికులు తిరిగివచ్చారు. మిగ్ విమానాలను నడపడంలో వారు శిక్షణ పొందివచ్చారు. ఇక ఇప్పుడు మిగ్ ఫైటర్లకు సంబంధించిన సాంకేతిక సమస్యాలలో శిక్షణ పొందేందుకుగాను వీరు తిరిగి రష్యాకు పోగలరని తెలుస్తున్నది.

అంతేగాక మిగ్ విమాన నిర్మాణ పద్ధతులలో శిక్షణ పొందేందుకు కొంతమంది భారతీయ వైమానిక ఇంజనీర్లనుగూడా రష్యాకు పంపుతున్నారు. రష్యా సహాయంతో మిగ్ విమానాల నిర్మాణం జరగబోతున్నది గనుక, వీరికి ఈ శిక్షణఏర్పాటు చేయబడుతున్నది. —నాఫెన్.]

ఇతర రాష్ట్రాలకు 'బంగారు తీగెలు'

10 వేల టన్నుల ఎగుమతికి కేంద్ర ప్రభుత్వం అనుమతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్ జనవరి 9 :

పదిలక్షల యకరాల ఆయకట్టుగల జలాశయాలేగాక 15 లక్షల యకరాల ఆయకట్టుగల చెరువులను చిన్ననీటిపనరులక్రింద భావించాలని, లేదా ఇన్ని ఎకరాలు అని కొంత హెచ్చుచేసి నిర్వచనము మార్చాలని కేంద్రప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వము కోరినట్లు రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ అద్దూరి బలరామిరెడ్డి ప్రకటించారు.

తరువాత మిల్లు యజమానులు సరఫరాచేసే బియ్యంలో మణుగుకు కొన్ని ఖర్చుల క్రింద 17 నయాపైసలు బదులు 27 నయాపైసలు నేయాలని కోరిందానికి కేంద్రము అంగీకరించిందని మంత్రి చెప్పారు. బంగారు తీగెల ఎగుమతికి పదివేలటన్నులకు అనుమతి వచ్చిందని, మూడుమాసాలు అయ్యాక 15 వేల టన్నులకు అనుమతి ఇచ్చే సంగతి పరిశీలిస్తామని అన్నారని మంత్రి అన్నారు;

చెరుకు సంబంధమైన పిప్పినుంచి కొంత దొంగసరుకు ఉపయోగపడుతోందని, అందువల్ల ఈ పదార్థము ధరమార్చమని రాష్ట్రం కోరిందని ఆ పదార్థాన్ని ఎగుమతిచేస్తే కొన్ని డాలర్లు కూడా దొరకవచ్చునని, ఇది కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో వున్నదని శ్రీ బలరామిరెడ్డి చెప్పారు.

నూనెగింజల క్రయానికి కేంద్రము రు 22 లక్షలు, పత్తిగింజలు కొనడానికి రు 5 లక్షలు రాష్ట్రానికి అప్పుగా కేంద్రము ఇచ్చిందని మంత్రి తెలియజేశారు.

న్యూఢిల్లీ, డిసెంబర్ 9: కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గం జనవరి 17 నగాక 15 న జరుగుతుంది.

థాంట్ పథకం:

షోంబే ఆమోదం

ఎలిజబెత్‌విల్లి, జనవరి 9: కాంగో, కటాంగాల విలీనానికి సామరస్యానికి శ్రీ థాంట్ సూచించిన పథకాన్ని అమలుచేసి కటాంగాలో ఇంత వినాశనం జరుగకుండా అరికట్టనున్నట్టు కటాంగా అధ్యక్షుడు, శ్రీ షోంబే సూచించారు.

బి. కె. నెహ్రూ

బ్రిస్బేన్, జనవరి 8: వాషింగ్టన్‌లోని భారత రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ మాస్కోవెడుతూ నేడు ఇక్కడకు వచ్చారు.

న్యూఢిల్లీ వెళ్లేముందు లూండన్‌లోనూ, మాస్కోలోనూ ఉన్న భారత రాయబారులను కలుసుకోదలిచామని ఆయన ఇక్కడ విలేఖరులకు చెప్పారు.

కాంగోలో ఐక్యరాజ్యసమితి అధ్యర్యాన వున్న భారత సైన్యాధిపతి బ్రిగేడియర్ నొరోన్హా ఈ నెల 3 వ తేదీన ఎలిజబెత్‌విల్లిని స్వాధీనపరచుకున్నతర్వాత పౌరుల అభివందనలు అందుకుంటున్నప్పుడు తీసిన ఫొటో. —యు. పి. ఐ.

శాసనసభ్యులకు పదవిరీత్యా పురపాలక సంఘాల్లో స్థానం

ముఖ్యమంత్రి ప్రకటన: చైర్మన్‌లకు విస్తృతాధికారాలు ఇచ్చే ఆలోచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 9 :

పురపాలక సంఘాధ్యక్షులకు కార్యనిర్వహణాధికారములను ఎక్కువ చేయాలని మునిసిపల్ ప్రాంతములోవుండే శాసన సభా సభ్యులను పదవిరీత్యా పురపాలక సంఘాల సభ్యులుగా చేయాలని ప్రభుత్వమువారు ఆలోచిస్తున్నారు.

ఆదివారమునాడు నల్గొండలో పురపాలక సంఘంవారి సన్మానప్రత్యుత్తరానికి సమాధానమిస్తూ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఈవిషయాన్ని వెల్లడించారు.

ముఖ్యమంత్రి, పురపాలక సంఘం రు 40 వేల ఖర్చుతో తోటల నిమిత్తము నిర్మిస్తున్న 50 ఇళ్ళ వాడకు శంకుస్థాపన చేశారు. 40 వేలలో నిర్మించిన పురమందిరమునకు ప్రారంభోత్సవముకూడా చేశారు ముఖ్యమంత్రి.

పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ టి. వెంకట నారాయణ్ సమర్పించిన స్వాగతప్రత్యుత్తరానికి సమాధానమిస్తూ నాగార్జునసాగర్ నిర్మాణమువలన నల్గొండజిల్లా ప్రాధాన్యము ఇనుమడించిందని ముఖ్యమంత్రి చెప్పారు.

ఉపాధ్యక్షుడు డాక్టర్ మహమ్మద్ అన్వారి వందన సమర్పణచేసారు.

చైనాకు సిరిమావో వంతపాట

సింహళ పత్రిక విమర్శ

కొలంబో, జనవరి 9: సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో తమకు వంతపాట పాడుతున్నందుకు చైనా అధినేతలు నిజంగా సంతోషిస్తూవుంటారు అని సెమ్సు ఆఫ్ సిలోన్ అనే పత్రిక ఒక సంపాదకీయం వ్రాసింది.

చైనా-సింహళ ప్రధానులు జారీచేసిన సమిష్టి ప్రకటనను గురించి వ్రాస్తూ, దాని రచనలో సింహళ ప్రతినిధులలో ఎవరు శ్రీ చౌ ఎన్‌లేతో కలిసి పనిచేశారోగాని, శ్రీ చౌ ఎన్‌లే స్వంతంగా దానిని రచించినా, చైనాకు అంత అనుకూలంగా దానిని సిద్ధంచేసుకొని వుండలేకపోయేవారని కూడా ఈ పత్రిక వ్రాసింది.

"శ్రీమతి సిరిమావో ఢిల్లీకి చేరిన తర్వాత శ్రీ నెహ్రూ ఆవిడకు ఓపికతో తమ వాదాన్ని వినిపించుకోవలసి వుంటుంది. శ్రీ నెహ్రూ పెద్దగా మాట్లాడే మనిషికాదు. అయినా ఆయన ఈవిడతో శాంతిపన్నించి మాట్లాడతారనుకుంటున్నాము. సరిహద్దు యుద్ధంపై చైనాకు శ్రీమతి సిరిమావో సత్ప్రవర్తన పత్రాన్ని ఇచ్చి వచ్చారనుకోండి. అయినా శ్రీ నెహ్రూ పట్టించుకోరనుకోవలసి వుంది" అనికూడా ఈపత్రిక వ్రాసింది.

హైదరాబాద్, జనవరి 8: ఇంతవరకు ఆరోగ్యం, గృహవసతి, మునిసిపలు పరిపాలనా శాఖ క్రిందవున్న 'గ్రామీణ నీటి సరఫరా' వ్యవహారాలను ప్లానింగ్, స్థానికపాలనాశాఖకు బదిలిచేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నిశ్చయించింది: ఈ కార్యక్రమం క్రింద పథకాల దర్యాప్తు, నిర్మాణము స్థానిక పరిపాలనా ఇంజినీరు అధీనములో వుంటాయి.

హిందీ క్రమశిక్షణయే మనకు బలమైన రక్షణ

ఇరాక్ ఆయుధాలు

ఐక్యరాజ్యసమితి పరిశీలన

న్యూయార్క్, జనవరి 9: ఇరాక్ ఆయుధాలను పరిశీలించి నివేదిక ఇవ్వటానికి ఐక్యరాజ్యసమితి ఒక సంఘాన్ని నియమించింది. ఇరాక్ ఆయుధాలు ఎక్కువగా వున్నాయని ఇజ్రాయిల్ ఆరోపించింది. ఇరాక్ ఆయుధాలు ఎక్కువగా వున్నాయని ఇజ్రాయిల్ ఆరోపించింది. ఇరాక్ ఆయుధాలు ఎక్కువగా వున్నాయని ఇజ్రాయిల్ ఆరోపించింది.

అల్లుని అరెస్టుకు మామ మహజరు

షోంబేని నిర్బంధించి, కటంగాకు కొత్త ప్రభుత్వం ఏర్పరచాలని తెగల పెద్దల లేఖ

నమితి కార్యాలయం (న్యూయార్క్). జనవరి 9.—

ఎలిజబెత్ విల్లీలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకావాలనీ, మోయిసీ షోంబేని అరెస్టుచేయాలనీ దక్షిణ కటంగాలోని వివిధ తెగల నాయకులు 8 మంది ఒక లేఖ వ్రాశారు.

శ్రీ షోంబే మామగారూ, లుండాతెగ నాయకుడూ అయిన ఎంపాతాయమనో, బలూబా తెగ నాయకుడు కసోంగో నియంబో కూడా ఈ 8 మందిలో వున్నారు. శ్రీ నియంబో లోగడ శ్రీ షోంబేకు అనుచరుడుగా వుండేవారు. వీరిలేఖను నిన్ననిక్కడ ప్రచురించారు.

కటంగాలో ఇంతవరకూ శ్రీ షోంబే వేరుపాటు ధోరణికి పెద్దమద్దతుగా వుండిన యూనియన్ మైనేరికంపెనీ 'బాధ్యతగల వారందరికీ విజ్ఞప్తి' అంటూ నేడొక ప్రకటన చేసింది. కోల్వెజీలోని తమ సంస్థానలన్నీ ఇప్పుడు కటంగా సేన అధీనంలో వున్నవనీ, వాటిని ప్రేల్చివేయటానికి ఆసేన సన్నద్ధమవుతోందనీ, కటంగా, కాంగో ఆర్థిక జీవనానికి అత్యంతహాని కలిగించే ఆపని జరగకుండా నివారించేందుకు అంతా తోడ్పడాలనీ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేసింది.

ఎలిజబెత్‌విల్లికి షోంబే రాక

శ్రీ షోంబే నిన్న మధ్యాహ్నం ఎలిజబెత్‌విల్లి చేరారు. ఈయన అక్కడినుంచి పరారైనట్లు వదంతులు వచ్చాయి. లోటీసియా సరిహద్దున వున్న కిపుషీకి విమానంలోనూ, అక్కడినుంచి కారులోనూ ఆయన ప్రయాణించారు. సరిహద్దు వరకూ లోటీసియా సైనికులు ఆయనకు తోడువచ్చారట.

గ్లూకోజ్ ఇంజక్షన్లతో బరోడా ఆస్పత్రులలో ఆర్గురి మృతి

గుజరాత్ ప్రభుత్వం దర్యాప్తు

అహ్మదాబాదు, జనవరి 8 :

స్థానికంగా తయారుచేయబడిన గ్లూకోజ్ ఇంజక్షన్లను యివ్వటంతో బరోడానట్టణంలోని వివిధ ఆస్పత్రులలో గత ఒక వారంలోగా 6 గురు మరణించినట్టు వచ్చిన వార్తలపై ప్రభుత్వం దర్యాప్తు జరుపుతున్నదని గుజరాత్ ఆరోగ్య మంత్రి శ్రీ మోహన్‌లాల్ వ్యాస్ నేడిక్కడ వెల్లడిచేశారు.

8 లక్షలమంది విద్యార్థులకు నిర్బంధంగా సైనిక శిక్షణ

జనరల్ వీరేందర్‌సింగ్ వెల్లడి: త్వరలోనే హైదరాబాద్‌కు ఆగమనం

నాగపూర్, జనవరి 8:-

నిర్బంధ సైనికశిక్షణా కార్యక్రమంద్వారా సుమారు 8 లక్షల మంది విద్యార్థులకు అనగా ప్రస్తుత సంఖ్యకు రెట్టింపు మందికి సైనికశిక్షణ యివ్వదలిచినట్లు ఎన్. సి. సి. డైరెక్టరు జనరల్, మేజర్ జనరల్ వీరేంద్రసింగ్ నేడిక్కడ కళాశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశంలో వెల్లడిచేశారు.

వచ్చే విద్యాసంవత్సరంనుండి దేశంలోని కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో దేహదార్ఢ్యంకల విద్యార్థులందరికీ సైనికశిక్షణ నిర్బంధం చేయబడుతుందని వారు తెల్పారు.

ఎన్. సి. సి. కి ఆయుధాలు తదితర వస్తువుల కొఱతను తీర్చటానికి ఏర్పాట్లు చేయబడుతున్నాయని సుమారు 1 కోటి రూపాయల ఖరీదైన 2,50,000 రైఫిళ్లను కొనటానికి వచ్చే కొద్ది రోజుల్లో ఉత్తర్వులు జారీ చేయబడతాయని యూనిఫారాలకు వస్త్రం రావటం ప్రారంభించిందని ఎన్. సి. సి. కేంద్రాలకు బ్రిగేడియర్లను డైరెక్టర్లుగా నియమించటానికి ప్రభుత్వం నిశ్చయించిందని వారు తెల్పారు.

తమ 14 రాష్ట్రాల పర్యటనలో తాము కార్యక్రమం గురించి విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులతో సమాలోచనలు జరిపామని వారంతా శిక్షణను నిర్బంధం చేయాలనే విషయంతో ఏకీభవించారని శ్రీ సింగ్ చెప్పారు.

వచ్చే ఏడాదినుండి విద్యార్థులకు నిర్బంధ సైనిక శిక్షణ యివ్వాలంటూ 28 విశ్వవిద్యాలయాలు ఉత్తర్వులు జారీచేశాయి'

సైనిక విద్యాపాలో కనీసం 75 శాతానికి విద్యార్థులు హాజరు కావాలని అలా హాజరుకాని వారిని చివరి పరీక్షలకు కూర్చో నివ్వరాదని శ్రీ సింగ్ సూచించారు. ఈ విషయంలో వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలలు ఒకే పద్ధతిని అనుసరించటం అవసరమని వారు నొక్కి చెప్పారు. ఫిబ్రవరి 7, 9 తేదీల మధ్య బొంబాయిలో సమావేశం కానున్న అంతర్విశ్వవిద్యాలయ బోర్డు ఈ విషయాన్ని పరిశీలించి సిఫార్సులు చేస్తుందని వారు తెల్పారు.

ఈ భారీ శిక్షణా కార్యక్రమాన్ని అమలు చేయటానికి అధికారులు మూడు చర్యలను తీసుకోవటానికి నిశ్చయించారని వారు చెప్పారు. అవి 1) ఎన్. సి. సి. అధికారులకు ఎక్కువ బాధ్యతను అప్పగించటం, వారి పదవీ విరమణ వయస్సును 45 నుండి 52 వరకు అవసరమైతే 55 కు పెంచటం, 2. శిక్షణా కార్యక్రమానికి, కమాండింగు యూనిట్లకు పూర్తి వ్యవధి ఆఫీసర్లను నియమించటం 3. పూర్తి వ్యవధి అధ్యాపకులుగా ఉన్నత కేడెట్ ఆఫీసర్లను నియమించటం.

పాఠశాలదశలో ఏ. సి. సి, ఎన్.సి.సి జూనియర్లకు శిక్షణ యివ్వబడుతుంది. కళాశాలదశలో సీనియర్ ఎన్. సి. సి. డివిజన్‌లో శిక్షణ యివ్వబడుతుంది.

భావిలో ఎన్. సి. సి. రైఫిల్స్‌లో శిక్షణకు మొదట బాలురుమట్టుకే తీసుకొనబడతారు. శిక్షణ పూర్తిచేసిన జూనియర్ డివిజన్ విద్యార్థులను సరాసరి సీనియర్ డివిజన్ రైఫిల్స్ శిక్షణకు తీసుకుంటారని వారు తెల్పారు. పాఠశాలదశలో విద్యార్థులకు ప్రాథమిక ఆయుధాల్లో శిక్షణ యివ్వబడుతుంది. తర్వాత అన్ని ఆయుధాలను ప్రయోగించటంలో శిక్షణ యివ్వబడుతుంది. ఎన్.సి.సి. రైఫిల్స్ శిక్షణ దేశమంతటా యివ్వబడుతుంది. విద్యార్థులు మూడేళ్ళపాటు శిక్షణపొందవలసియున్నది.

బాలికల విభాగాలను పెందలాడికి పత్యేక ప్రతిపాదనేమీలేదని వారు తెల్పారు.

వచ్చేకొద్దిరోజుల్లో శ్రీ సింగ్ హైదరాబాద్, బెంగుళూరు, త్రివేంద్రం, అహ్మదాబాదు పర్యటించనున్నారు. దానితో తన పర్యటన పూర్తవుతుందని వారు తెల్పారు.

మొసలికి శస్త్రచికిత్స

నేపిల్స్, జనవరి 8; నేడిచట ఒక మొసలికి నోటిలో చేసిన కురుపును పోగొట్టటానికి ఒక భారత శకీరు మొసలిపై పరీకరణ విద్య ప్రయోగించగా నేపిల్స్ సర్జన్ శస్త్రచికిత్స జరిపారు.

గంగానదినుండి తీసుకుని వచ్చిన ఈ మొసలి వయస్సు 70 సంవత్సరాలు. ఈ విధంగానే ఆ సర్జన్ పెద్దపాముకు కూడా చికిత్స జరిపారు.

ఆక్రా సభలో బాంబు ప్రేలుడు

ఆక్రా, జనవరి 8: ఘనా అధ్యక్షుడు డాక్టర్ న్క్రుమా పోజరైన ఒకసభలో ప్రభుమసిన అనంతరం ఎవరో జనంపై బాంబు విసిరారు.

ఈ సందర్భంలో చాలామంది ప్రజలు క్షతగాత్రులయినట్లు, వారు ఆస్పత్రిలో చేర్చబడినట్లు అధికారప్రకటన వెలువడింది.

ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు ఒకనిని అరెస్టు చేశారు.

ధూమపాన ఆచారం
లోకమంతా యాష్-ట్రేయేనా!
మీ చుట్టు ప్రక్కలగల ఏ వస్తువుల మీదనైన సిగరెట్ బూడిదను దులపరాని మీ మర్యాదైన అలవాట్లు ప్రశంసనీయం. అష్ట్రాలు మీకు కనిపించక పోతే, దానికి అడ్డగుట చాలా మంచిది. కాలయుండే పీకలను అగ్గిపెట్టెలోగాని మరెక్కడైనాగాని మీ నొక్కుట, మూయుట, ప్రమాదకరం.
ధూమపానమునకు, బహూకరించుటకు మంచి ఆహ్లాదకరమైనవి
పనామా
Panama 20 CIGARETTES
ఇవి చివరి దమ్ము వరకూ 'మంచివి'
ప్రత్యేక సంప్రదాయ కర్తలు: గోల్డన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-పి.బి.
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ
GT 414 TEL. Greens' Advtg.

కావలెను

చేబ్రోలు (గుంటూరుజిల్లా)లో ఆంధ్ర పత్రిక, నవ్రతవాపత్రిక, భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు మ్యాన్‌వెండరు కావలెను.

మేనేజరు.
ఆంధ్ర పత్రిక.

రోజాపుష్ప లేహ్యము

అతీసారం, గర్భవాతం, మలబద్ధకం, హరించి తక్కువగా విరోచనము తీర్థకళ్ళను కలిగించును. 15 తు॥ డబ్బీ రు 1-4-0 పోస్టేజీ రు 1-1-0 మా బ్యాటలాగు, కాలంధరు ఉచితం. పి. శ్రీ. పీ. అండు కో, ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా.

కావలెను

టి. టి. దేవస్థానములు. తిరుపతి.

తిరుమల తిరుపతి దేవస్థానములో దిగువ తెలిపిన ఉద్యోగానికి తగు అర్హతలు, వయస్సు, అనుభవం వగైరాలతో గూడిన వారినుండి దరఖాస్తులు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, టి.టి. దేవస్థానము తిరుపతి వారిచే 25-1-63 తేదీనగాని అంతకు ముందుగా గాని చేరునట్లు కోరబడుచున్నవి. ఇదివరకే ఉద్యోగం చేయువారు వారి దరఖాస్తులను వారి ఆఫీసు అధికారుల ద్వారా పంపుకొనవలెను. కోరబడినచో అభ్యర్థులు ఇంటర్వ్యూకై తమ స్వంత ఖర్చులతో హాజరు కావలెను. ఉద్యోగానికి ఎన్నుకొనబడిన యెడల తక్షణమే చేరవలసివుండును. ప్రస్తుతం నిర్ణీతమైనవి కనీస విద్యార్హతలు. మరియు, హెచ్చు అనుభవము, అర్హతలు గలవారికి ప్రత్యేకత చూపబడును. షరతుల ననుసరించి కరువు బత్యము ఇవ్వబడును.

కంపోసిటర్, టి.టి.డి. ప్రెస్ :- జీతం స్కేలు: రు. 30-1-45. దీనిని కరువు బత్యములోకి మార్చువేయుటకు అంగీకారమైనది. 70-2-100గా మార్చబడును. 111వ ఫారము స్థానము, డిస్ట్రిబ్యూషనులో బాటు ఒక గంటకు 2200 కరెక్టుడ్ ఎమ్స్‌లను చేయగల వేగము పొందివుండవలెను. అన్ని విధములైన మేకప్, ఇంపోజింగ్, డిస్‌ప్లే పనులలో ప్రత్యక్ష అనుభవం కలిగివుండవలెను. ప్రభుత్వ ప్రెస్ లేక పేరుపొందిన మరే ప్రెస్‌లోనైనను మూడు భాషలగు ఇంగ్లీషు, తెలుగు, సంస్కృతము లేక తమిళ భాషలలో కంపోసు చేయులలో కనీసము నాలుగు సం॥ల ప్రత్యక్ష అనుభవము వుండవలెను. ఎల్.పి.టి. అర్హతలు గలిగి ప్రెడిల్ మిషన్‌లో కూడా పని చేయగలిగిన వారికి ప్రాధాన్యత చూపబడును. 35 సం.ముల లోపు వయస్సు గలవారే దరఖాస్తు చేయవలెను.

(సం) సి. అన్నారావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
టి.టి. దేవస్థానములు.
తిరుపతి
7-1-63

క్రీడారంగం

మిశ్రా సోదరుల ఘన విజయం

దక్షిణమండల అంతర్విశ్వవిద్యాలయ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ ఫైనల్లో ఉస్మానియా

హైదరాబాద్, జనవరి 8: ఉస్మానియా విశ్వవిద్యాలయం, చేదు 3-0 మ్యాచీలతో మైసూర్‌ను ఓడించి దక్షిణమండల అంతర విశ్వవిద్యాలయ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో ప్రవేశించింది.

యస్. పి. మిశ్రా, మైసూర్ ఆటగాడైన డి. వసంత్ మాధవ్‌ను సరాసరి సెట్లలో ఓడించగా ఆయన తమ్ముడు యస్. యస్. మిశ్రా, యింకో సింగిల్స్ మ్యాచిలో బి. యం. బాలసుబ్రహ్మణ్యంను మూడు సెట్లలో ఓడించారు. మిశ్రా సోదరులు జంటగా ఆడి డబుల్స్ మ్యాచినూడా గెల్చుకున్నారు.

యస్. పి. మిశ్రా (ఉస్మానియా) 6-4, 6-3 సెట్లతో వసంత్ మాధవ్‌ను; యస్. యస్: మిశ్రా (ఉస్మానియా), 3-6, 6-3, 6-2 సెట్లలో బి. యం. బాలసుబ్రహ్మణ్యంను; యస్. పి. మిశ్రా, యస్. యస్. మిశ్రాలు, 6-2, 7-5 సెట్లతో వసంత్ మాధవ్, బి. యం. బాలసుబ్రహ్మణ్యాలను ఓడించారు.

జాతీయ ఫుట్‌బాల్ ఫైనల్ వాయిదా

బెంగుళూర్, జనవరి 9: మైసూర్, బెంగాల్‌ల మధ్య నేడిక్కడ జరుగవలసిన జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ ఫైనల్, వాతావరణం సరిగాలేనందువల్ల యీ 12 శనివారం నాటికి వాయిదా పడ్డది.

జాతీయ బిలియర్డ్స్ ఛాంపియన్‌షిప్ పోటీలు

బెంగుళూర్, జనవరి 8: జాతీయ బిలియర్డ్స్ స్నూకర్ ఛాంపియన్‌షిప్ పోటీలు టుక్కడి సెంటరీక్లబ్‌లోని విశ్వేశ్వరయ్య మెమోరియల్ హాలులో జనవరి 12 నుంచి ప్రారంభమవుతాయని మైసూర్‌రాష్ట్ర బిలియర్డ్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కె. బి. పరేఖ్ ప్రకటించారు.

ఎన్నిక నియోజకవర్గాల గుర్తింపుకు కేంద్రసంఘం

న్యూఢిల్లీ, జనవరి 6: లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల ఎన్నికలకు ప్రాంతీయ నియోజకవర్గాలను నిర్ణయించడానికి కేంద్రం ముగ్గురు సభ్యులతో సంఘాన్ని ఏర్పాటు చేయనున్నది.

ఈ సంఘం ఏర్పాటుబిల్లు రాష్ట్రపతి అనుమతితో శాసనం అయింది. ఈ బిల్లు జమ్ము, కాశ్మీరు, నాగాప్రాంతానికి వర్తించదు.

సంఘంలోని ఇద్దరు సభ్యులు సుప్రీంకోర్టు లేక హైకోర్టు మాజీ న్యాయమూర్తులుగా ఉంటారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ మూడవ సభ్యునిగా ఉంటారు.

ఒక ప్రత్యేక రాష్ట్రంలో సాగించేపనిలో సంఘం 9 మంది సభ్యులను ఎంచుతుంది. అందులో 4 గురు ఆ రాష్ట్రానికి చెందిన లోక్‌సభ సభ్యులు, 5 గురు రాష్ట్ర శాసనసభ సభ్యులు ఉంటారు. ఆయాసభాపతులు నామినేషన్లు చేస్తారు.

సంఘం తాను వ్యవహరించేపద్ధతిని తానే నిర్ణయించుకుంటింది. పౌర కోర్టుకున్న అధికారాలన్నీ ఈ సంఘానికుంటాయి.

నియోజకవర్గాల గుర్తింపు 1961 జనాభాలెక్కల ఆధారంగా చేయబడుతుంది.

ఈ చట్టం లోక్‌సభల స్థానాల కేటాయింపును, రాష్ట్ర శాసనసభ మొత్తం స్థానాలను పునఃపరించటానికి ఎన్నికలకు ప్రతిరాష్ట్రాన్ని ప్రాంతీయ నియోజక వర్గాలుగా విభజించటానికి వీలిస్తున్నది.

ప్రత్యేకసంఘాల బదులు స్థాయిసంఘాలు

కార్పరేషన్‌కు ప్రభుత్వం సలహా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 8: ప్రత్యేక సంఘాల బదులు మద్రాసు, బొంబాయి కార్పరేషన్‌లలోవలే ఆరు స్థాయిసంఘాలను ఏర్పాటు చేసుకోవలసిందిగా హైదరాబాద్ కార్పరేషన్‌కు ప్రభుత్వము సిఫార్సుచేసినట్లు తెలుస్తున్నది.

కార్పరేషన్ చట్టములో జరుగవలసిన మార్పులపై ప్రణాళికల కార్యదర్శి (శ్రీ సి. నరసింహం తమ నివేదికలో స్థాయిసంఘాల ఏర్పాటు సూచించినట్లు తెలుస్తోంది.

శ్రీ నిజలింగప్పకు స్వర్ణ తులాభారం

(స్వకీయ విలేఖరి)

బెంగుళూరు, జనవరి 8: మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప బరువుతో సమానంగా బంగారాన్ని దేశరక్షణ నిధికి యిచ్చేనిమిత్తము బిజాపూర్ జిల్లాప్రజలు త్వరలో ముఖ్యమంత్రికి స్వర్ణతులాభారం పట్టనున్నారు. ఇందుకు 7 వేల తులాల బంగారాన్ని వసూలు చేయవలసి వుండగా యిప్పటికి 2500 తులాల బంగారం సేకరించారు.

మైసూరు విద్యామంత్రికి వేసిన పూలమాలను వేలంవేయగా రు 2220 లు వచ్చింది.

బొంబాయి మార్కెట్

బొంబాయి, జనవరి 9:

వెండి రెడి	రు. 213.45
బంగారం	రు. 10.400
నవన్‌రెడి	రు. 81.00

బంగారం వాయిదా వ్యాపారం నిషేధించబడినది.

ఎగుమతి వస్తువుల నాణ్యత

మనుభాయ్‌షా ఉద్బోధ

ఎగుమతుల తనిఖీ సలహాసమితి ప్రథమ సమావేశాన్ని శ్రీ షా ప్రారంభిస్తూ నాణ్యతపై కంట్రోలు, ఓడలకు ఎక్కించేముందు సరుకుల (నాణ్యం) తనిఖీ అవసరమన్నారు.

అంతర్జాతీయ వాణిజ్యశాఖ కార్యదర్శి శ్రీ డి. ఎస్. పాషి సభకు అధ్యక్షత వహించారు.

విదేశాలకు హెచ్చుగా ఎగుమతిచేసే వస్తువులకైనా నాణ్యంపై కంట్రోలు అవసరమని శ్రీ షా వక్కాణించారు. కంట్రోలు కార్యక్రమం భారత వాణిజ్యవేత్తల ప్రత్యక్ష సహకారంతోనే కొనసాగించగలదని హామీ ఇచ్చారు.

మల్లంపలివారి మృతికి పురాతత్వశాఖ సంతాపం

హైదరాబాద్, జనవరి 8: పురాతత్వశాఖ ఉద్యోగులు, సిబ్బంది ఆ శాఖకార్యాలయంలో డైరెక్టరు శ్రీ మహమ్మద్ అబ్దుల్‌వహీద్ ఖాన్ అధ్యక్షతను సమావేశమై శ్రీ మల్లంపల్లి సోమశేఖర శర్మమృతికి సంతాపము తెలియజేశారు.

శ్రీ శర్మ ప్రఖ్యాతచరిత్రకారులనీ, గొప్పశాసనపరిశోధకులని డైరెక్టరుచెప్పారు. శ్రీ శర్మగారి మృతికి సంతాపము వారి కుటుంబమునకు సానుభూతి తెలుపుతూ తీర్మానముచేశారు.

తెలుగు భాషాసమితి హైదరాబాద్ కార్యాలయం విచారం

శ్రీ శర్మగారిమరణమునకు సంతాపమాచకముగా తెలుగుభాషాసమితి హైద్రాబాదుకార్యాలయపు సిబ్బంది, కార్యదర్శి డా॥ డి. వి. సుబ్బారెడ్డిగారి అధ్యక్షతను సమావేశమును జరిపి యీ క్రింది తీర్మానమును ఆమోదించారు.

"ప్రఖ్యాత చారిత్రక పరిశోధకులు, రచయితలు, తెలుగు భాషా సమితివారి 'తెలుగు సంస్కృతి' సంపుటముల సంగ్రాహకులును అయిన శ్రీ మల్లంపల్లి సోమశేఖర శర్మగారి అకాల మరణమువకు గాఢ సంతాపమును వెలిబుచ్చుచు, వారి ఆత్మశాంతిని ప్రసాదించునట్లు భగవంతుని ప్రార్థించుచు తీర్మానించడమైనది.

ఈ తీర్మానము నకలును కీర్తిశేషుని కుటుంబమునకు పంపుటకు కూడ తీర్మానించడమైనది."

తెలుగుభాషా సమితి, హైదరాబాద్ కార్యాలయమును 7 వ తేదీన మూసివేశారు.

శ్రీ గౌతు లచ్చన్న సంతాపం

శ్రీ సోమశేఖర శర్మగారి మరణమునకు సంతాపము తెలుపుతూ శ్రీ గౌతులచ్చన్న ఇలా అన్నారు: "ప్రఖ్యాత కవులు, పండితులు, దేశభక్తులను కోల్పోతూ వుండటం ఆంధ్రుల దురదృష్టముగావుంది. గొప్పకవి కాటూరి పోయిన విచారమునుండి తెప్పరిల్లకముందే ఇవాళ పత్రికలలో గొప్ప పరిశోధకులు, చరిత్రకారులు శ్రీ శర్మగారి మరణవార్త చాలా విచారము కలిగించింది. వారి మృతివలన తీరని లోటు ఏర్పడింది. వారి కుటుంబానికి నా సానుభూతి అందజేస్తున్నాను."

శ్రీ వావిలాల సంతాపం

వావిలాల గోపాలకృష్ణయ్యగారిట్లా వ్రాయుచున్నారు: "శ్రీ శర్మగారు ఇక లేరా—నమ్మలేం. మందస్మితముభారవిందుడు, అజాత శత్రువు శ్రీ. మల్లంపల్లి సోమశేఖరశర్మగారు. వారి ముఖం ఎంత మందస్మితమో వారి దస్తూరి అంత ముత్యాలకోవ. వారి భాష అంత సరళం వారిభావం అంతగంభీరం ఉదాత్తం. ఆంధ్రుల చరిత్రకథలు శ్రీ కె. వి. అప్పణరావు, శ్రీ చిలుకూరి వీరభద్రరావుగార్ల ప్రోత్సాహంతో మద్రాసులోని కన్నమరా పౌర గ్రంథాలయంలో పరిశోధనకు చేరారు. ఆంధ్రుల చరిత్రలోని లోతులను వెదికి బయటికి తీశారు. ఆంధ్రుల చరిత్రలో తెగిపోయిన అనేక లింకులను పూర్తి చేశారు. చివరకు వేటితో చరిత్రలోనే కలిసిపోయారు.

రెడ్డిరాజుల చరిత్ర వారి పరిశోధనకు దర్పణం. ఆంధ్ర విజ్ఞాన సర్వస్వంలో వాల్మన సంపుటం 'ఆంధ్రోదయ సంపుటం దాదాపు 1500 పుటలు అచ్చయికూడా వెలుగు చూడలేకపోవడం ఆంధ్రుల దురదృష్టం. తెలుగు విజ్ఞాన సర్వస్వంలోని ఆంధ్ర సంస్కృతి రెండు సంపుటాలే మనకు వెలుగు అయింది. సాలంకాయనుల శాసన పరిశీలన గ్రంథరూపం దాల్చకపోవడం తీరని లోటు. వారి పరిశోధనఫలితాలు 20 వేల పుటలవరకు వుంటయి. వారి ఆంధ్రవీరులు ఆంధ్రులను వీరులను చేసింది.

నిన్న విశాఖపట్నంలో కింబర్జి వైద్యశాలలో చూచినపుడు వైద్యులకు కలిగించిన ఆశాభావం మరల దర్శించేభాగ్యం వుంటుందనుకున్నాం. కాని చరిత్రకారుడు చరిత్ర అయిపోయారు. మణి రాలిపోయింది. ఈ లోటు భర్తీచేయడం నేటితరం వారి కర్తవ్యం. వారి గ్రంథాలు, పరిశోధనలు ప్రచురణ చేయించడం ఆంధ్రప్రభుత్వం ఆంధ్రవిశ్వవిద్యాయాల, చారిత్రకమండలులకు మిగిలింది. ఆంధ్ర చరిత్రాకాశంలో ఒక ఉజ్జ్వలమణి రాలిపోయింది. సరీమణి సుబ్బలక్ష్మమ్మగారికి ఏకపుత్రుడు చిరంజీవి ఆదిత్యశర్మకు వారసానుభూతి తెలపనాలు. నా జీవితంలో ఆంధ్రాభ్యుదయావేశాన్ని రగిలించిన నా మొజ్జను కోల్పోయాను.

ఇసకల పాలెంలో అగ్నిప్రమాదం

హైదరాబాద్. జనవరి 9: శ్రీకాకుళము జిల్లా, సోంపేట నియోజకవర్గములోని ఇసకల పాలెంలో అగ్నిప్రమాదానికి 80 ఇళ్ళు నాశనమైనట్లు ఇక్కడికి అందిన సమాచారము ద్వారా తెలిసింది. బాధితులకు సహాయం చేయవలసిందిగా శ్రీ లచ్చన్న ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

నేపాలలో వివిధజాతుల వారి సమరోత్సాహం

తుపాకులిస్తే చైనావాళ్ళ అంతు చూస్తామని నాయకుల ఉద్ఘాటన

జీరో జనవరి 8:

నేపాలోని సుబన్సిరీ, సియాంగ్ డివిజన్లలో నివశించే దఫ్లాలూ, అపతానీలు, ఆదీలు మొదలైనవారు చైనావాళ్లు మళ్ళీ దండెత్తివస్తే ఎదుర్కొనటానికి సన్నద్ధం అవుతున్నారు.

తమకు తుపాకులు కావాలనీ, వాటిని ఇస్తే చైనా దోపిడిగాళ్ళ అంతు చూస్తామనీ వారు అంటున్నారు. ఇంతకుముందు అనుభవంవల్ల తమ బాణాలూ, బర్లెములూ, కత్తులూ కత్తులూ చైనావాళ్ళ లఘునిక ఆయుధాల ముందు పనిచేయవని వారికి తెలిసివచ్చింది.

దఫ్లాల నాయకుడు జోరాబ్‌బర్‌ను గత వారాంతంలో కొంతమంది పత్రికా ప్రతినిధులు కలుసుకొన్నప్పుడు ఆయనా ఈ మాటే అన్నారు. చైనావాళ్ళమీద మండిపడుతూ, 'నీవైనా నా ఒక్కరవ్వ ఉవ్వగానీ, ఒక్క పోచ ఉన్నిగానీ వాళ్ళదగ్గర తీసుకొని ఎరుగుదువా? ఎన్ని గుండెలతో వాళ్ళు మన భూమిని కాజేయటానికి వచ్చారు?' అనిఆయన అన్నారు. తమ అనుచరులంతా సైన్యంలో చేరటానికి తహతహలాడుతున్నారనీ, యుద్ధక్షేత్రిలో తమవంతుగా ఇప్పుడు రోడ్డువేసే పనులలో స్వచ్ఛందంగా అనేకమంది పాల్గొంటున్నారనీ ఆయన చెప్పారు.

ట్యూటింగ్ ఈశాన్యంగా సుమారు 12 మైళ్లదూరంలో సరిహద్దువద్దగల కర్పోకు పొరపాలకబృందం ఒకటి ఇయిదేరిందనీ, కంచరగాడిదలు మాత్రం నడవటానికి అనువైన ఈ మార్గంమీద ట్యూటింగ్‌నుంచి కర్పోకు నెళ్ళటానికి వారంరోజులు పడుతుందనీ సియాంగ్, సుబన్‌సిరి డివిజన్‌లలో పర్యటించిన ఒక పి. టి. ఐ. విలేఖరికి సియాంగ్‌లో తెలిసింది.

అదేవిధమైన యింకో పొరపాలక బృందం, కిబుటూకుగూడా సంపబడ్డట్లు ఈ విలేఖరికి తేజూలో తెలియవచ్చింది.

కిబుటూ వలాంగ్‌లను భాళీచేసిన మిషీ, మింబా తెగలవారు, రెండు మాసాల తరువాత తిరిగి తమ గృహాలకు మరలివస్తున్నారు. రీమా, కిబుటూల మధ్యగల 18 మైళ్ళు చైనీయులు విశాలమైనరోడ్డు వేశారనీ, తాము వెనుదిరిగిపోయేటప్పుడు భారీ సైనిక సామాగ్రులను తరలించుకొనిపోవటానికి అనువుగా కంచరగాడిదలుమాత్రం నడవటానికి వీలైన యిరుకుమార్గాన్ని వెడల్పు చేశారనీ తెలియవచ్చింది.

వలాంగ్‌నుంచి గాల్వన్‌జెడ్డా గొట్టాలను, యింకా బోలెడంత ఇంజనీరింగ్ సామాగ్రిని గూడా చైనీయులు పట్టించుకుపోయారని తేజూకు అందుతున్న తొలివార్తలు పేర్కొన్నాయి.

కిర్పో కిబుటూలకు పొరపాలకి బృందం

సీలాశిఖరాలమీద చైనీయుల తారట్లాట: సామాగ్రి అపహరణ

తేజ్‌పూర్, జనవరి 5; నేపాలోని లోహిత్, సియాంగ్, సుబన్‌సిరి సబ్‌డివిజన్లలో తాము ఆక్రమించిన ప్రాంతాలనుంచి చైనీయులు భాళీ చేసినప్పటికీ కామెంగ్ డివిజన్‌లో 14 వేల అడుగుల ఎత్తున సీలా మంచుశిఖరాలమీద నారింకా తారట్లాడుతూనే ఉన్నారని యిక్కడికి వస్తున్న వార్తలనుబట్టి తెలుస్తున్నది.

కామెంగ్ డివిజన్‌లో దిరాంగ్‌కు అవతలి ప్రాంతాల్లోను, సియాంగ్‌లో కర్పోలాంటి అగ్రస్థావరాల్లోను, లోహిత్ సబ్‌డివిజన్‌లోని కిబుటూలోనుతప్ప యీ ప్రాంతాన్నిటిలో పొరపరిపాలన తిరిగి నెలకొన్నది.

అస్సాం రైఫిల్స్‌పై ప్రశంసా పదాలు

ఆదిజాతివారు ఒచోట పత్రికా ప్రతినిధులను తమతోబాటు నృత్యంచేయమని కోరారు. నాయకుడు చేత కత్తి పుచ్చుకుని నిలబడి అస్సాం రైఫిల్స్ శౌర్యపరాక్రమాలనూ, గాంధి, నెహ్రూలనూ ప్రస్తుతించే పదాలు పాడుతూంటే వారంతా ఒక అగ్నిగుండం చుట్టూ నిలబడి లయానుగుణంగా అడుగు వేస్తూ నృత్యంచేశారు. ఈ జాతివారు తాము కొలిచే దేవతలతర్వాత గాంధి నెహ్రూలే గొప్పవారని భావిస్తారు.

సైన్యంలో బెంగాలీ దళం

ఏర్పాటు సమస్య కేంద్రానికి లేఖ

కలకత్తా, జనవరి 8: పూర్తిగా బెంగాలీలతో లేక ఎక్కువమంది బెంగాలీలతో ఒక బెంగాల్ లేక బెంగాలీదళాన్ని కేవలీసే సమస్యపై రాష్ట్రప్రభుత్వం ఇటీవల రక్షణ మంత్రిత్వశాఖకు లేఖ వ్రాసిందని కేంద్ర ప్రభుత్వంవద్దనుండి జవాబు రావలసియున్నదని నేడు రాష్ట్ర శాసనసభలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ వెల్లడిచేశారు.

జవాన్లకు ఉచిత న్యాయవాద సహాయం

14 మంది న్యాయవాదులతో కేంద్రసంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, జనవరి 8: సైనిక సిబ్బందికి వారి కుటుంబీకులకు ఉచిత న్యాయవాది సహాయాన్ని కల్పించటానికి భారత న్యాయవాద సంఘం ఒక కేంద్రసంఘాన్ని నియమించింది.

ఈ సంఘంలో యీక్రింది న్యాయవాదులున్నారు.

1. శ్రీ యం. సి. సెతల్‌వాడ్ (ఢిల్లీ) 2. శ్రీ కె. సి. దత్తరీ (ఢిల్లీ), 3. శ్రీ యస్. సి. ఛటర్జీ (ఢిల్లీ) 4. శ్రీ కె. ఎం. మున్షీ 5. శ్రీ యస్. యం. చిత్రే (చండీఘర్) 6. శ్రీ జి. యం. లాల్ (ఢిల్లీ) 7. శ్రీ జి. వి. పాయ్ (మద్రాసు) 8. డా. సి. బి. అగర్వాల్ (ఢిల్లీ) 9. శ్రీ యస్. యస్. బింద్రా (ఢిల్లీ) 10. శ్రీ ఎల్. పి. ముఖర్జీ (కలకత్తా) 11. శ్రీ హెచ్. సి. థార్ (శ్రీనగర్) 12. శ్రీ సి. యల్. అగర్వాల్ (జోధ్‌పూర్) 13. శ్రీ జి. యస్. ఉల్లార్ (బెంగుళూర్) 14. మాలిక్ అర్జున్‌దాస్ (ఢిల్లీ).

జవాన్లకు ఉచిత న్యాయవాద సహాయాన్ని కల్పించేనిమిత్తం ప్రాంతీయ సంఘాలను ఏర్పాటు చేయవలసినదిగా దేశంలోని న్యాయవాద సంఘాలకన్నిటికీ భారత న్యాయవాదిసంఘం విజ్ఞప్తిచేసింది.

ఈ సంఘం తమ నిర్ణయాన్ని సైనికాధికారులకు పంపించింది.

జవాన్ల కుటుంబాలకు లక్ష ఎకరాల భూమి

మధ్యప్రదేశ్ నిర్ణయం

చండీగర్, జనవరి 8: ఏరాష్ట్రానికి సంబంధించిన వారైనాసరే జవాన్లపిల్లలు, జవాన్లపై ఆధారపడివున్నవారి కోసం లక్ష ఎకరాలభూమిని కేటాయించటానికి మధ్యప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించింది. నేడిక్కడ ముఖ్యమంత్రి, శ్రీ బి. ఏ. మాండ్లాయ్ ఆకాశవాణి జలంధర్ స్టేషన్‌నుండి మాట్లాడుతూ తెల్లడిచేశారు.

లక్షణక్షికి పంజాబ్ మనుష్యులు, డబ్బు, ఎస్టుపుల రూపంలో యిచ్చిన ఇతోధిక సహాయాన్ని వారు శ్లాఘించారు. పంజాబ్ ఉదారణ ఇతరరాష్ట్రాల ప్రజలకు ఉత్తేజం కల్గించిందని వారు తెల్పారు.

కేంద్రపాలిత ప్రాంతాలు

పరిపాలనలో సంస్కరణలు

న్యూఢిల్లీ, జనవరి 7: కేంద్ర పాలిత ప్రాంతాలలో శాసన సభలను మంత్రిమండలిని ఏర్పాటుచేసే నిమిత్తం రాజ్యాంగాన్ని సవరిస్తూ పార్లమెంటు అమోదించిన బిల్లును దేశంలో సగానికైగా రాష్ట్రాలు గూడా ఆమోదించాయి. అప్పుడు రాష్ట్రపతి దానికై ఆమోద ముద్రవేశారు. అది ఇప్పుడు చట్టమైంది.

దీనినిబట్టి హిమాచల ప్రదేశ్, మణిపూర్, త్రిపుర, గోవా, దయ్యూ, డామన్, పాండిచ్చేరీలలో శాసనసభలు, మంత్రిమండళులూ ఏర్పడతాయి. ఇక ఈ ప్రాంతాలలో పరిపాలన అంతా పూర్వపు "సి" తరగతి రాష్ట్రాలలో మాదిరిగా వుంటుంది.

ఈ చట్టంక్రింద పాండిచ్చేరి కాలికాట్, మహే, యానాములకు కేంద్రపాలిత ప్రాంతపు హోదా లభిస్తుంది. లోక్‌సభలో గూడా ఈ ప్రాంతాలనుంచి వచ్చే సభ్యుల సంఖ్యను ఈ చట్టం 20 నుంచి 25 కు పెంచుతోంది.

అగ్నిప్రమాదంలో బాలుని ఆహుతి

హైదరాబాద్, జనవరి 8: తూర్పుగోదావరిజిల్లా కాకినాడ దగ్గరి పెద్దాపురంనుండి అందిన సమాచారము బట్టి కిష్టాపురము గ్రామంలో సంభవించిన అగ్నిప్రమాదములో మూడునంవత్సరాల బాలుడొకడు కాలి బూడిదైపోయినట్లు తెలిసింది. 26 పాకలుకూడా నాశనమయ్యాయి. పోలీసు దర్యాప్తు జరుగుతోంది.

సింహాచలంలో యాత్రికులకు వసతి

విశాఖపట్టణం, జనవరి 8: సింహాచలంలో యాత్రికుల విశ్రాంతిగృహాన్ని, యాత్రికుల సమ్మర్దంలోని కేటాయించిన రూ 50,000 లతో బిల్లాపరిషత్తు నిర్మిస్తుంది.

విశ్రాంతి గృహానికి కావలసిన స్థలాన్ని దేవస్థానం పాలకులు తూర్పుమధ్య జిల్లా పరిషత్తు అధీనంచేశారు. (స్వ. వి.)

మెదకుజిల్లా కలెక్టరు పి. ఎ. మరణం

హైదరాబాద్, జనవరి 9: మెదకు జిల్లా కలెక్టరు పర్సనల్ అసిస్టెంటు శ్రీ అహమ్మద్ హుస్సేన్ నిన్న గుండెపోటువచ్చి చనిపోయారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7;
ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

శుక్రవారం జనవరి 11

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ (విజయవాడనుండి రిలే) 6-35 కార్యక్రమ వివరణ 6-45 భక్తిరంజని 6-55 సూక్తిముక్తావళి 7-15 నేటి విశేషం 7-20 గాంధీమార్గము (విజయవాడనుండి రిలే) 7-30 హిందూస్థానీ సంగీతశిక్షణ: రాగ్‌పూర్వికల్యాణి 7-45 షేక్‌దావూద్: తబ్లా 8-15 హిం. వా. 8-30 పర్వతనేని వీరయ్యచౌదరి 9-00 వార్తా సంగ్రహం 9-05 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడ నుండి రిలే) 1 స్త్రీసంసార్ (హిందీ) 1-30 శంకర్‌రావు: సితార్ 2 బి వరె 2-10 ఉ. వా. 2-20 బి వరె 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రా. వా. 6-20 పురాణ శ్రోతలకు 7-15 గాంధీపథ్ 7-30 ఉ. వా. 7-45 కర్ణాటక సంగీత కచేరి (మద్రాస్‌నుండి రిలే) 8-55 ఢిల్లీనుండి రిలే 9-15 ఆంగ్ల కార్యక్రమం 9-30 బి వరె 9-45 ఉర్దూ నాటిక 10-14 షేక్‌దావూద్: తబ్లా 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

(89.42 మీటర్లు.)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎవరె, 7-45 ప్రసార సమాప్తి.

(40-02 మీటర్లు)

8-00 ఎవరె, 9-05 ప్రసార సమాప్తి.

49.02 మీటర్లు.

మ॥ 12-30 ఎ వరె, 1-00 కె. రాజలక్ష్మి, 1-30 ఎ వరె, 2-00 వాతావరణ సూచన, 2-30 ప్రసార సమాప్తి.

(60-12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వరె, 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 జయభేరి (మద్రాస్ నుండి రిలే) 8-00 ఎ వరె, 9-30 లోభి నాటిక, 9-45 పర్వతనేని వీరయ్యచౌదరి, 10-30 ఎవరె, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 ప్రసార తరంగిణి 6-45 భక్తిరంజని (హైదరాబాద్‌నుండి రిలే) 7-15 నేటి విశేషం 7-20 గాంధీ మార్గము 7-30 పి. భువనేశ్వరరావు: వీణ 8-15 హిం. వా. 8-30 హైదరాబాద్ వరె 9-00 వార్తా సంగ్రహం 9-05 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 గ్రాత సంగీతం 1-30 పి. భువనేశ్వరరావు: వీణ 2-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రా. వా. 6-20 గ్రామస్థుల కార్యక్రమం స్త్రీలకు 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 సంగీత కచేరి (మద్రాస్‌నుండి రిలే) 8-55 (న్యూఢిల్లీనుండి రిలే) 9-15 ఆంగ్ల కార్యక్రమం 9-30 (హైదరాబాద్ నుండి రిలే) 9-45 గ్రాత సంగీతం 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 తుదిప్పాదలగల్ 7-00 అరుల్ వాక్కు: మత గ్రంథ పఠనము 7-05 వాద్య సంగీతం 7-10 నేటి కార్యక్రమ వివరణ 7-15 త.వా. 7-30 శెయిది కురిప్పగిళ్ 7-35 తిప్పిపలె 8-00 మధురగీతం 8-15 ప్రా. వా. 8-20 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలలకు 1-00 హిం దూస్థానీ సంగీతం 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 వాతావరణసూచన 2-00 త. వా. 2-10 ఉన్నత పాఠశాలలకు (తెలుగు) 2-40 విరామసంగీతం 2-45 పాఠశాలలకు 3-15 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 ముఖాణ: నిలయ విద్యాంసుడు 5-45 గాంధీ అంజలి 6-00 ఫజన్ 6-05 ప్రాంతీయ శెయిదిగళ్ 6-20 గ్రామస్థులకు 7-15 త. వా. 7-30 సాంగియెయుం భారతం (తమిళ రూపకం) 7-45 ఎస్. నరసింహులు గ్రాతం 9-00 వాద్యగోష్ఠి 9-15 కదంబం 9-30 ఆంగ్ల ప్రసంగం 9-45 సంగీతామృతం 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

(211.3, 60.98 మీ.)

ఉ॥ 6-45 ఎ వరె 7-15 వాద్యగోష్ఠి 7-30 ఎ వరె 8-15 ఎ వరె 8-20 ప్రసార సమాప్తి.

(211.3, 49.30 మీ.)

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమం 12-30 ఎ వరె 1-00 మాదర్ నిగిష్టి స్త్రీలకు 1-40 గీతమంజరి 2-00 మధురగీతం 2-10 ఎ వరె 2-40 ప్రసారసమాప్తి.

(211.3 60.98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ వరె 6-20 వాతావరణ సూచన 6-30 కార్యక్రమ వివరణ 6-35 మయూరం వి. కృష్ణమూర్తి 7-15 సంగీతమాల 7-30 జయభేరి (తెలుగు) రూపకం 7-45 ఎ వరె 8-55 నేటి ముఖ్యాంశాలపై చర్చ 9-15 (ఆంగ్ల కార్యక్రమం) 9-30 పాశ్చాత్య సంగీతం 10-35 ప్రసార సమాప్తి.

మార్క

పాక్ పరిశ్రమలకు చైనా సహాయం

చైనా సహాయాన్నిబట్టి అమెరికా సహాయం ఆగదని పాక్ ఆర్థికమంత్రి ప్రకటన

రావల్పిండి, జనవరి 8: చైనాతో పాకిస్తాన్ సంబంధాలు "బాగా అభివృద్ధి చెందినందువల్ల," తమ దేశానికి అమెరికా చేస్తున్న ఆర్థిక సహాయానికి ఎట్టి అంతరాయం కలుగబోదని పాకిస్తాన్ ఆర్థికమంత్రి శ్రీ మహమ్మద్ షోయాబ్ నేడు ఇక్కడి పత్రికా విలేఖరుల గోష్ఠిలో తెలియజేశారు.

చైనాతో సంబంధాలు అభివృద్ధి చెందినందువల్ల అమెరికా సహాయానికి అంతరాయం కలిగిందా? అని ప్రశ్నించగా శ్రీ షోయాబ్ ఈ సంగతి చెప్పారు.

అర్థికసహాయం, సైనికసహాయం విభిన్నమైనవనీ, తమకు తెలిసినంతవరకూ సైనిక సహాయంలోకూడా ఎట్టిమార్పు జరుగలేదనీ ఆయన వివరించారు.

అన్యోన్య రక్షణబంధం క్రింద పాకిస్తాన్‌కు ఏటా అమెరికానుంచి 1 కోటి డాలర్లు విలువచేసే సైనికసహాయం లభిస్తోందని అంచనా.

చైనా దురాక్రమణను ప్రతిఘటించేందుకే పాకిస్తాన్‌కు అమెరికా సహాయం చేస్తోందని భారతదేశంలోని అమెరికా రాయబారి శ్రీ జె. కె. గాల్‌బ్రైత్ ఇటీవల చేసిన ప్రకటనను మీరు ఆమోదిస్తున్నారా? అనిఅడుగగా అది శ్రీ గాల్‌బ్రైత్ అభిప్రాయం మాత్రమేనని శ్రీ షోయాబ్ తెల్పారు. "మామీద ఎవరు దాడిచేసినా మాదగ్గరవున్న ఆయుధాలన్నీ ప్రయోగిస్తాము" అని కూడా ఆయన చెప్పారు.

దీర్ఘకాలిక పరపతిగడువుపద్ధతిపై చైనా పాకిస్తాన్‌కు ఎంత మొత్తం ఇవ్వజూపిందని ప్రశ్నించగా, అసహాయం చిన్నరకం పరిశ్రమలకు, మధ్యరకం పరిశ్రమలకు లభిస్తుందనీ, ఆమొత్తం ఎంతో ఇంకా నిర్ధారణ కాలేదనీ ఆర్థికమంత్రి తెలియజేశారు. ప్రస్తుతం పాకిస్తాన్‌లో వర్ధిల్లుతున్న చైనావాణిజ్య ప్రతినిధివర్గం సాంకేతిక సహకారం లభింపకయుడానికి సంసిద్ధతను వెల్లడించిందని కూడా వివరించారు.

పాశ్చాత్యరాజ్యాలకు "డాన్" హెచ్చరిక

కరాచి, జనవరి 8: ముస్లిం పాకిస్తాన్—కమ్యూనిస్టుచైనాలమధ్య మైత్రి వానాటికి పటిష్ఠంకాగలదని "పాశ్చాత్యరాజ్యాలకు" పాకిస్తాన్ ప్రముఖ దినపత్రిక డాన్ నేడు హెచ్చరిక చేసింది.

"వాషింగ్టన్ ఎంత వత్తిడిజేసినా, దేశంలో అంత దుష్ప్రచారం జరిగినా, ఎంతగా అర్థికవత్తిడిని ఎదుర్కోవలసివచ్చినా పాకిస్తాన్ తన ఈ పంథాను విడిచిపెట్టదు. చైనా-పాకిస్తాన్‌మధ్య అభివృద్ధినొందుతున్న సంబంధాలుగూర్చి అర్భకులు అపోహలు పెట్టుకోవద్దు. వాటిని పాడుచేసేందుకు కిరాయి జనం ఉండవచ్చు. వీమైనప్పటికీ ప్రజాభిప్రాయం అనే ఈ వెల్లువను ఏ శక్తీ నిరోధించలేవు" అని ఈపత్రిక సంపాదకీయం పేర్కొన్నది.

"పాకిస్తాన్‌కు సభ్యత్వంకల సీటో, సెంటో బృందాలు ఆ చరణలో మృతప్రాయంగా తయారు అయ్యాయి. పాశ్చాత్య అగ్రరాజ్యాలు ఆదిలో మైత్రిపెంచి పాకిస్తాన్‌ను ఈ బృందాలలో ఇరికించాయి. ఆ తరువాత పాకిస్తాన్‌ను లభ్‌గతి పాలుచేశాయి" అని కూడా ఈసంపాదకీయంలో వుంది.

పాకిస్తాన్ ద్వారా నేపాలు వ్యాపారం

భారత్‌పై ఆధారం తగ్గింపు యత్నం: పాక్ వార్త

కరాచి, జనవరి 7: ఇతరదేశాలతో తాను వ్యాపారం జరుపుకునే విషయంలో భారతదేశం మీద ఆధారపడవలసిన అవసరంలేకుండా చిటగాంగు రేవుమంచి నేపాలు సరుకుల ఎగుమతి దిగుమతులకు వీలుకల్పించవలసిందిగా నేపాల్ ప్రభుత్వం పాక్ ప్రభుత్వాన్ని అర్థించినట్లు పాకిస్తాన్ వార్తాసంస్థ తెలియజేస్తున్నది.

పాక్ వాణిజ్యమంత్రి ఇప్పుడు నేపాలుకు పోతున్నారు, అక్కడ ఆయన ఈ విషయాన్ని నేపాల్ ప్రభుత్వంతో చర్చించగలరని తెలుస్తున్నది.

అయన అక్కడవుండగానే వ్యాపార మార్గపు ఒప్పందాన్ని కుదుర్చుకోవడం, సంతకాలు జరగడంగూడా పూర్తికావచ్చునని అభిజ్ఞులు తెలియజేస్తున్నారు.

గత అక్టోబరులో ఈ రెండుదేశాల మధ్య మొదటిసారిగా వర్తక సమాధానం కుదిరివుంది.

కొలంబో ప్రతిపాదనలు:

నెహ్రూతో మంతనాలకు ఘనా నుంచి ప్రతినిధివర్గం

ఢిల్లీలో మంతనాల తర్వాత పెకింగ్‌కు కూడా వెళ్లే అవకాశం

న్యూఢిల్లీ, జనవరి 8

కొలంబో ప్రతిపాదనలనుగురించి శ్రీ నెహ్రూతో జరిగే మంతనాలలో శ్రీమతి సిరిమావోతోసహా పాల్గొనేందుకు ఘనా నుంచి ఒక ప్రతినిధివర్గం జనవరి 10 న న్యూఢిల్లీకి వస్తున్నది.

ఈ ప్రతినిధివర్గంలో ముగ్గురు సభ్యులు వుంటారు. ఘనా న్యాయమంత్రి శ్రీ కోఫీ అశాంతి ఓపారియత్తా నాయకత్వం వహిస్తున్నారు. ఈయనకాక ఘనా విదేశాంగ వ్యవహారాలఉపమంత్రి శ్రీ వి. కె. పుప్లాంపు, విదేశాంగశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. ఎం. ఆక్వీలు వుంటారు.

ఢిల్లీలో మంతనాలు పూర్తిఅయిన తర్వాత ఈ ప్రతినిధివర్గం పెకింగ్‌కుగూడా పోవచ్చునని తెలుస్తున్నది. చైనాగూడా వీరిని ఆహ్వానించిందని ఢిల్లీలోని ఘనా హైకమీషన్ కార్యాలయం వారు ప్రకటించారు.

ఇక శ్రీమతి సిరిమావో బండారనాయకే గురువారం రాత్రి ఢిల్లీకి చేరుకుంటారు. శుక్రవారంనుంచి శ్రీ నెహ్రూతో మంతనాలు ప్రారంభం అవుతాయి. ఈ మంతనాలతో ఘనా ప్రతినిధివర్గంతోపాటు, అరబ్ రిపబ్లిక్ ప్రధానమంత్రి శ్రీ అలీసబ్రీగూడా పాల్గొంటారు. శ్రీ సబ్రీ జనవరి 12 న ఢిల్లీకి వస్తారు.

శ్రీమతి బండారనాయకే ఢిల్లీలో 5 రోజుపాటు వుంటారు. రాష్ట్రపతి డా రాధాకృష్ణన్‌ను, ఉపరాష్ట్రపతి డా జాకీర్ హుస్సేన్‌నుగూడా సందర్శిస్తారు. జనవరి 13 దాకా ఢిల్లీలోవుండి, ఆ తర్వాత భక్రా నంగల్ చూడడానికి పోతారు. అక్కడనుంచి 15 న తిరిగివచ్చి వెంటనే బొంబాయిమీదుగా కొలంబోకు ప్రయాణమై వెడతారు.

ఘనా ప్రతినిధివర్గం కార్యక్రమం ఏమో ఇంకా నిర్ణయంకాలేదు.

శ్రీమతి బండారనాయకే చైనాలో తమ పర్యటనను నేటితో ముగించుకున్నారు. కాంటన్‌లో ఒక విందులో ఆవిడ నేడు మాట్లాడారు. ఇప్పుడు తాను భారత్‌కు బయలుదేరిపోతున్నానని, కొలంబో ప్రతిపాదనలపై చైనాలో జరిగిన మంతనాల స్నేహపూర్వకంగాను, ప్రయోజనకరంగాను వున్నాయని, చెప్పారు.

చైనా విదేశాంగమంత్రి శ్రీ చెన్ యీ గూడా ఈ విందులో మాట్లాడారు. శ్రీమతి బండారనాయకే ఆగమనం తమదేశానికి శుభశకునం కాగలదని అన్నారు.

భారత్‌పై చైనాచర్య

ఫిన్నిష్ కమ్యూనిస్టుపార్టీ-విచారం

హెల్‌సింకీ, జనవరి 7: భారత-చైనా సరిహద్దు తగాదా మొదటినుంచీ కూడా శోచనీయంగా కనిపించిందనీ, శాంతియుత సమాలోచనల ద్వారా, ఇచ్చిపుచ్చుకునే ధోరణితో దానిని పరిష్కరించుకుని ఉండవలసిందనీ ఫిన్‌లాండ్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సంఘం నేడు అభిప్రాయపడింది.

రెండురోజుల సమావేశానంతరం తమ ప్రకటించిన తీర్మానంలో కమ్యూనిస్టు పార్టీలలో గల సిద్ధాంత సంబంధమైన సమానతను ప్రస్తావించి అని కేవలం తాత్కాలికమైనదనే నని సంఘం పేర్కొన్నది.

"క్యూబా రక్షణ విషయంలోనూ శాంతియుత సహజీవనానికి సంబంధించిన వ్యవహారాలను పరిష్కరించటంలోనూ సోవియట్ యూనియన్ అనుసరిస్తున్న శాంతియుత విధానమే సరియైనది"ని కూడా తీర్మానం పేర్కొన్నది.

ప్రాజెక్టులతో ముడిలేని ఋణాలు

అమెరికా సహాయసంస్థ డైరెక్టర్‌కు భారత ప్రభుత్వం విజ్ఞప్తి

అభివృద్ధి కార్యక్రమాలకు విదేశీ ద్రవ్యం సంగతి త్వరగా తేల్చాలని అభ్యర్థన

న్యూఢిల్లీ, జనవరి 8:

చైనా ముప్పును ఎదుర్కొనటానికి అమెరికా భారతదేశానికి యిచ్చే సైనికసహాయాన్నిగురించి, అమెరికా అంతర్జాతీయ అభివృద్ధిసంస్థ డైరెక్టర్ శ్రీ డేవిడ్ ఇ. బెల్, కేడిక్కడ ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్‌లను కలుసుకున్నప్పుడు చర్చించినట్లు తెలుస్తున్నది.

దేశంయొక్క అభివృద్ధికి భారత ప్రభుత్వము, ప్రజలు తదేకదీక్షతో కొనసాగిస్తున్న కృషి తనను చాలా అలరించిందని ఆయన చెప్పారు.

ప్రధానమంత్రి ఆర్థికమంత్రి, ఇక్కు భారీపరిశ్రమల మంత్రులతో తానీ మూడు రోజులుగా జరిపిన చర్చలవల్ల తాను ఎన్నో విషయాలు తెలుసుకున్నానని, ఆయన అన్నారు.

వచ్చే ఆర్థిక సంవత్సరంలో రక్షణ ఖర్చును హెచ్చించటం మూలంగా మూడవ ప్రణాళిక ఎలాంటి పరిణామాలకు లోనయ్యేదీ గూడా శ్రీ బెల్, కేంద్రమంత్రులతో చర్చించినట్లు భావిస్తున్నారు.

ఆర్థిక, రక్షణ విషయాల సమన్వయశాఖ మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిని, ఆర్థిక వ్యవహారాలశాఖ అధికారులను గూడా అంతర్జాతీయ అభివృద్ధిసంస్థ డైరెక్టరు కలుసుకున్నారు.

ఇంకా భారతప్రాజెక్టులకు కాకుండా యితర మైనవాటికి అమెరికా యిలోధికంగా ఋణాలు యివ్వటాన్నిగురించి, 'భారత సహాయరాజ్యాల' సమావేశాన్ని త్వరలో ఏర్పాటుచేయటాన్ని గురించి గూడా చర్చలుజరిగినట్లు తెలుస్తున్నది. ఈ సహాయరాజ్యాల సమావేశం మార్చిలో జరుగవలసి ఉంది. భారతదేశం మాత్రం యీనెలాఖరులో గాని, ఫిబ్రవరి ఆరంభంలో గాని యీ సమావేశం జరగాలని గట్టిగా కోరుతున్నది. అట్లా జరిగేటట్లయితే మూడవ ప్రణాళిక మూడవ సంవత్సరానికి లభించే విదేశ సహాయపు మొత్తాన్ని, ఫిబ్రవరి మాసాంతంలో పార్లమెంటుకు సమర్పించరలసిన బడ్జెట్‌లో ఉటంకించటానికి వీలుంటుందని భారతదేశం అభిప్రాయపడుతున్నది. అయితే యీ సమావేశం మార్చికంటె ముందు జరుగగల అవకాశాలు అంతగా లేనట్లు కనిపిస్తుంది.

వచ్చే సంవత్సరంలోను, యింకా ఆ తరువాత గూడా రక్షణకింద ఎక్కువగా ఖర్చు చేయవలసి వచ్చినా మూడవప్రణాళికను సఫలం చేయవలసిన అవసరాన్నిగురించి శ్రీ మొరార్జీ దేశాయ్, శ్రీ కృష్ణమాచారిగారలు, శ్రీ బెల్‌కు నచ్చ చెప్పారని తెలుస్తున్నది. ప్రణాళికలోని వివిధ ప్రాజెక్టులను అమలు జరపటం వల్ల భారతరక్షణ పటిష్ఠం అవుతుందని యీ ఉభయులు ఆయనకు సూచించారు.

భారత ప్రజలు చైనా దురాక్రమణ నుంచి తమదేశాన్ని రక్షించుకోటానికి మాత్రమే కాకుండా ప్రణాళికా నిర్వహణకు గూడా అవరిమితమైన త్యాగాలు చేయటానికి సంసిద్ధంగా ఉన్నారనిగూడా యీ మంత్రులిద్దరూ శ్రీ బెల్‌కు స్పష్టంచేశారు. అవసరాలకు తగినట్లు తగినంత విదేశీ ద్రవ్యం లభ్యమయ్యే పక్షంలో భారతీయులు, అటు చైనా దురాక్రమణను ప్రతిఘటించటం, యివతల ప్రణాళికను అమలు జరపటం—యీ రెండుపనులు చక్కగా నిర్వర్తిస్తారని వారు సూచించారు.

అమెరికా సహాయాన్ని స్వీకరిస్తున్న వివిధ దేశాల పర్యటనకు బయలుదేరిన శ్రీ బెల్ లేపు పాకిస్తాన్ వెళ్తున్నారు. అక్కడ కొద్దిరోజులుగడిపిన మీదట ఆయన వాషింగ్టన్‌కు వెళ్లినప్పుడు అధ్యక్షుడు కెనెడీకి తనపర్యటన విశేషాలను నివేదిస్తారు. దీనిపై శ్రీ కెనెడీ, వచ్చే ఆర్థిక సంవత్సరానికి ఆయా దేశాలకు యివ్వవలసిన ఆర్థిక సైనిక సహాయాలపై అమెరికన్ కాంగ్రెస్‌కు సిఫార్సులు చేస్తారు.

భారత అవసరాలను గురించి స్పష్టమైన వివరాలు యింకా అందనందువల్ల భారతదేశానికి అమెరికాయిచ్చే సైనిక సహాయంపై నేటి చర్చలు బహిముక్తంగా జరిగినట్లు తెలియవచ్చింది.

భారత రక్షణ అవసరాలకు సంబంధించిన వివిధ విషయాలను పరిశీలించే నిమిత్తం, బ్రిటిష్, అమెరికన్ సైనిక నిపుణులు కొందరు యిక్కడికి త్వరలో వస్తారు. పదాతిబలాలు, విమాన బలానికి ఏ రకమైన ఆయుధ సామగ్రి కావలసి ఉన్నదీ వారు భారత సైనిక నిపుణులతో సంప్రదిస్తారు.

భారతదేశానికి అత్యవసరంగా యివ్వబడిన సైనిక సహాయపు ఖర్చును అమెరికాతోపాటు కొన్ని కామన్వెల్త్‌దేశాలు సమానంగా భరించాలని యిటీవల జరిగిన నాస్సా సమావేశంలో అధ్యక్షుడు కెనెడీ, ప్రధానమంత్రి మాక్మిలన్‌లు అంగీకరించినట్లు తెలుస్తున్నది.

ప్రస్తుత అసాధారణ పరిస్థితిలో ఇనుము మినహా అవసరమైన యితర లోహాలు తదితర పారిశ్రామిక ముడిపదార్థాలను దిగుమతి చేసుకోటానికి వీలుగా ప్రాజెక్టులకు సంబంధించని యితర ఋణాలను అమెరికా, భారతదేశానికి హెచ్చుగా యివ్వాలని మంత్రులు, భారత అధికారులు గట్టిగా కోరినట్లు తెలిసింది.

అమెరికా, భారతదేశానికి యివ్వడు యిస్తున్న సహాయంలో అధికభాగం ప్రాజెక్టులకు చెందని ఋణాలుగానే యిస్తున్నది.

వైమానిక ఐలగం

కాంగోలో నమితిసేవకు ఫిరిప్పీన్స్ 6 జెట్ ఫైటర్ విభానాలనూ, 114 మంది వైమానికులనూ ఈ నెల 15 న పంపుతున్నది.

చైనా-పాక్ సంబంధాలు: శాండీస్, ఒల్హావి చర్చలు

లండన్, జనవరి 8: చైనాతో పాకిస్తాన్ జరుపుతున్న సరిహద్దు సంప్రతింపులు, భారత్‌కు పాశ్చాత్యదేశాలు ఇస్తున్న ఆయుధ సహాయంపట్ల పాకిస్తాన్ ప్రకటిస్తున్న ఆందోళన గురించి నేటిరాత్రి కామన్వెల్త్ వ్యవహారాలమంత్రి శ్రీ డంకన్ శాండీస్, పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ ఎస్. కె. దెల్హావి మధ్య చర్చలు జరిగాయని అభిజ్ఞ వర్గాల ద్వారా వెల్లడయ్యింది.

శ్రీ దెల్హావి ప్రస్తుతం లండన్‌లో ఉన్నారు. భారత-చైనా సరిహద్దు సంఘర్షణలు పాకిస్తాన్, కాశ్మీరు సమస్యపై ప్రభావం చూపుతాయి కాబట్టి ఆ సంఘర్షణవల్ల ఉత్పన్నమైన సమస్యలు, చైనా-పాకిస్తాన్ సంబంధాలనుగూర్చి పాకిస్తాన్ అభిప్రాయాలను వివిధ ప్రభుత్వాలకు తెలియజేయటానికి వారు బరోపా రాజ్యాలను పర్యటిస్తున్నారు.

లండన్ చర్చల్లో సీటో, సెంటో వప్పందాలలో పాకిస్తాన్ సభ్యత్వ సమస్యను లేవదీయవలసిందిగా శ్రీ దెల్హావి ఆదేశింపబడినట్టు కనబడటంలేదని విశ్వసీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

కృశ్చేవ్ విధానం: మంగోలియా ప్రశంస

మాస్కో, జనవరి 8: మంగోలియా ప్రధాని, కమ్యూనిస్టు నాయకుడు శ్రీ యంజగన్ సెడెన్‌బాల్ నేడు ప్రపంచమధ్య సుస్నేహ సంబంధాలు శాంతిని నెలకొల్పటంలో శ్రీ కృశ్చేవ్‌కు సాటియైనవారులేరని ప్రశంసించారని సోవియట్ వార్తాసంస్థ 'టాస్' ప్రకటించింది.

ఉలెన్‌బాటర్‌లో 'సిద్ధాంత సమన్వ'లపై జరిగిన సమావేశాన్ని ప్రారంభిస్తూ వారు రష్యాబా విషమపరిస్థితి చక్కబడనతరి రష్యా సిద్ధాంతాన్ని సూచిస్తున్నదని రష్యా నాయకులు కేవలం మాటలతోకూడిన సూత్రాలను పట్టుకొని వ్రేళ్లాడరని విదేశీ సిద్ధాంతాలకి సంబంధించిన సమస్యలను పరిష్కరించటంలో వారు వాస్తవికమైన పడలింపును, వివేకాన్ని ఆచరణలోపెట్టి చూపిస్తారని తెల్పారు.

ఇంక్ అనకండి...
క్వింక్
అని అడగండి!
క్వింక్-ఒక్కటే పార్కర్-X వలె గరిగియున్న బిరాపెమెంటు కనుక త్రప్పదు. కారాడదు.
అన్నిచోట్లా లభ్యం కేటలాగు కొరకు వ్రాయండి:
చెల్‌పార్క్ కంపెనీ లిమిటెడ్
గిండీ. మద్రాసు 32
ఇది, ప్రపంచంలో ఎక్కువగా కోరబడే పెన్నులు నిల్వలో వున్న పార్కర్ పెన్ కంపెనీ తయారీ

పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన వర్ణము గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డు పైన మీకు ఇష్టమగు ఒక పువ్వుము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్య గణితమగు మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసము లలోని మీయొక్క అదృష్టము, లాభ నష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగును, ఉద్యోగం విషయంలో మంచిపెద్దలు, మార్పులు, ఆరోగ్య విషయము, వర దేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, ఆకస్మాద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1.25 న. పై. లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి.పి. ఛార్జీలు ప్రత్యేకం). దుష్ప్రభావము లేదనా ఉన్న శాంతివిధానం తెలుపగలము. వివరములు మాపూటీపైన పంపబడును. మా భోగట్టా తప్పిగా లేనిపక్షం పైకము వాపసు. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. Dev Dutt Shastri, Raj Jyothish (AP): JULLUNDUR CITY.

మీ అందమైన చిరునగవులకు
డెంటానిక్
యాంటిసెప్టిక్ టూత్‌పౌడర్
సాదా మరియు క్లోరోఫిల్‌తో లభించును
దంతములను, చిగుళ్లను ఆరోగ్యవంతంగాచేయును
బెంగాల్ కెమికల్
కలకత్తా * బొంబాయి * కాన్పూరు

1963 జనవరి 10వ తేదీనుంచి ప్రారంభం

బొంబాయి
హైదరాబాదు
బెంగుళూరు
మద్రాసు
కోయంబత్తూరు



ఐఎసివారి ఫ్రెండ్‌షిప్ మీద

టర్బయిన్-స్మూత్ • ప్రజరైజ్డ్ • ఎయిర్-కండిషన్డ్ • రాడార్-ఎక్విప్డ్

ఐఎసి వారి ఫ్రెండ్‌షిప్ విమానం నేటినుండి ఆంధ్ర,మైసూరు,మద్రాసు రాష్ట్రాల మధ్య ప్రయాణ సౌకర్యాన్ని కలిగించనున్నది. రెండు రోల్స్‌రాయ్ టర్బోప్రాప్ ఇంజన్‌లచే నడపబడే ఈ విమానం వొళ్ళు కదలకుండా, నిశ్శబ్దంగా, అతి మృదువుగా ప్రయాణం చేయగలదు. ఫోమ్ రబ్బర్‌తో తయారుచేయబడిన రిక్లయినింగ్ సీట్స్‌లో, సూర్యరశ్మి తగులకుండా హాయిగా మీరు ప్రయాణం చేయవచ్చు. ప్రజరైజ్ చేయబడి, ఎయిర్-కండిషన్ కూడా చేయబడిన ఈ ఫ్రెండ్‌షిప్ విమానం ప్రాంతీయ వైమానిక మార్గాలలో ప్రయాణకులకు అత్యాధునాతన సౌకర్యాలను కలిగించడంలో తలమానికం.

వివరాలకు దయచేసి మీ సమీపంలోగల ఇండియన్ ఎయిర్‌లైన్స్ బుకింగ్ ఆఫీసులో కనుక్కోండి

ఇండియన్ ఎయిర్‌లైన్స్

IAC-122 D-TE

ఆఫీసులోని ఉద్యోగి చెప్పేది: "నేను రాలె కొన్నప్పటినుంచి ఆఫీసుకు శ్రమలేకుండా అతి హుషారుగా వెళ్లగలుగుతున్నాను. నా రాలె చాలా మృదువుగా, తేలికగా పోవడమే దీనికి కారణం."

రాలె



బైసికిల్స్‌లో ప్రసిద్ధిగాంచిన మొదటి పేరు

అదనపు సౌకర్యానికై విట్‌కాప్ సీటు వేసుకోండి

సెన్-రాలె

SRC-70A TE

చైనాచే పనికిమాలిన యుద్ధసామగ్రి వాపసు

ప్రభుత్వ ప్రతినిధి ప్రకటన: మంచి సామగ్రిని చైనాకు చేర్చినట్లు అనుమానం

న్యూఢిల్లీ, జనవరి 8:

చైనావాళ్లు నీఫాలోని డిర్రాంగ్ జాంగ్‌నుంచి నిష్క్రమించేటప్పుడు వాపస్‌చేసిన మన యుద్ధసామగ్రి చాలా చెడిపోయిందనీ, మరమ్మతు చేసేగాని మళ్ళీ వాడకానికి తగదనీ విదేశాంగ వ్యవహారాలశాఖ ప్రతినిధి ఒకరు నేడు తెల్పారు.

చైనావాళ్లు ఇదంతా ప్రచారంకోసం చేస్తున్నారనే అనుమానాలు ఇందువల్ల ధృవపడినవనీ, ఈ సామగ్రిని వాపస్ చేయటం అంతా అదొక ఉత్సవంగా జరిపి, అన్నిహంగులు చేసి, ఫిలింకూడా తీయించారనీ అయన అన్నారు.

పొరసిబ్బంది ఈ సామగ్రిని స్వాధీనం చేసుకొన్న తర్వాత సైన్యానికి చెందిన సాంకేతిక ప్రతినిధులువెళ్లి తనిఖీ చేశారు. వారు సమర్పించిన ప్రారంభ నివేదిక ప్రకారం చైనావాళ్లు వివిధ రకాల శకటాలను, టాంకులనూ, శతఘ్నులనూ, ఫిరంగులనూ, రైఫిల్స్‌నూ అప్పగించారు. యుద్ధరంగంలో చనిపోయిన మన సైనికులనుంచీ పట్టుబడిన వారినుంచీ స్వాధీనమైన పరిధరా గిడ్డంగుల నుంచీ ఇవి వారివశమై వుంటాయి.

మంచిస్థితిలోవున్న శకటాలనూ, ఆయుధాలనూ చైనావాళ్లు తీసుకొనిపోయి వుంటారనీ, బోమ్‌డిలా, డిర్రాంగ్ జాంగ్ ఆస్పత్రులలోని పరికరాలనూ, మందులనూ ఆ పట్నాలలోని ఆహార పదార్థాలనూ వారు తీసుకుపోయారనీ అభిజ్ఞుల భావం.

వాలాంగ్‌లోకూడా చైనావాళ్లు కొంత యుద్ధసామగ్రిని వాపస్ చేశారు. ఆ వివరాలు ఇంకా తెలియలేదు.

హిందుమహాసముద్రంలో ఇనుము, మేంగనీస్

రష్యన్ నౌక పరిశోధన

బొంబాయి, జనవరి 8: హిందూమహాసముద్రం అడుగున ఇనుము, మేంగనీస్, 34 ఇతర రసాయనిక పదార్థాలతోకూడిన గుండ్రని బంతులు దొరికినట్టు నేడు బొంబాయిలోని రష్యా కాన్సులేటు జనరల్ సమాచారశాఖ ప్రకటించింది.

రష్యా పరిశోధకనౌక 'విత్యాజ్' సుమారు 6 నెలలనుండి హిందూమహాసముద్రంలో పరిశోధన సాగిస్తున్నది. విత్యాజ్ ఈ బంతులను కనుగొని వాటిపై పరిశీలన సాగించింది. అజ్ఞాతంగా ఉన్న జలాంతర్గత పర్వతాలు, సుడిగుండాలనుగూడా కనుగొన్నది.

విత్యాజ్ సేకరించిన ఈ సమాచారం శాస్త్రీయంగా ఎంతో విలువైనదిగా ఉంటుందని హిందూమహాసముద్రంలో నౌకాయానం, మత్స్య పరిశ్రమ విస్తరణకు ప్రయోజనకరంగా ఉంటుందని ప్రకటన తెల్పింది.

గంటల పంచాంగం

శ్రీ శుభకృతు సం॥ పౌష మాస పాడ్యమి 1963 సం॥ జనవరి 10 గురువారం గు॥ పాడ్యమి తె. 4-7; పునర్వసు సా. 6-28; శేష వర్జ్యం ప. 8-7; వర్జ్యం రా. 2-36 ల 4-14 కు. బ॥ విదియ జనవరి 11 శుక్రవారం శు॥ విదియ తె. 4-10; పుష్యమి సా. 6-53; వర్జ్యం లేదు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరవరి యప్రియము తన మనంబునకగు దా
పొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ శుభకృతు సం॥ పౌష బ॥ పాడ్యమి
గురువారం

ప్రచారోద్దేశం

నీఫాలోని కామెంగ్ డివిజన్ యుద్ధరంగంలో తమకు పట్టబడిన ఆయుధసామాగ్రిని డిసెంబర్ 19 న దిరాంగ్ జాంగ్ వద్ద చైనావారు మనకు అప్పగింతపెట్టారు. ఇలా ఒప్పగించిన వాటిల్లో 2 టాంకులు, 117 సైనిక శకటాలు, 21 శతఘ్నులు, 41 తేలికరకం ఫిరంగులు, 16 మరతుపాకులు, 440 పైకతుపాకులు, 1753 రైఫిళ్లు ఉన్నాయని, వీటిల్లో పెద్దగా మరమ్మతులు చేస్తే ఉపయోగపడే వీలున్నదేతప్ప, తతిమ్మావన్నీ ఎందుకూ పనికిరాని తుక్కు అనీ మన సైనిక సాంకేతికబృందం వెల్లడించింది.

కామెంగ్ డివిజన్‌లో గాని, ఇంకా ఇతర యుద్ధరంగాలలో గాని మన సైనికులు ఎంతెంత యుద్ధసామాగ్రి, ఏ పరిస్థితిలో పోగొట్టుకున్నారో సరియైన అంచనా లేదు. ఇప్పుడు మనకు అప్పగింతపెట్టబడిన ఈ ఆయుధ సామాగ్రి, చైనీయులకు ఉపయోగపడకుండా మనసైనికులు పాడుచేసి వదలారో, లేక మళ్లీ మనకు పనికిరాకుండా చైనీయులు ధ్వంసంచేసి ఇచ్చారో కూడా తెలియదు. అయితే వీటిల్లో ఎక్కువభాగం నిహతులైన, ఖైదీలుగా చిక్కిన భారతీయ సైనికులనుండి, భారత సప్లయి డిపోలనుండి పట్టుబడిన వే గనుక సరైనస్థితిలోనే చేజిక్కి ఉంటాయని, తమకు వీలైనవి తీసుకొనిమిగతవాటిని తుక్కుగా మార్చి మనకు ఇచ్చారనీ అనుకోవాలి. ఏమైనా తాము తుక్కుగా మార్చినా, లేదా తుక్కుగాఉన్న పరిస్థితిలోనే తమకు చేజిక్కినా, మనకు ఎందుకూ ఉపయోగ పడవని తెలిసికూడా ఆర్భాటంగా మనకు ఒప్పగించడంలో, చైనా ఉద్దేశ్యం తన సద్భావాన్ని గురించి ప్రపంచాన్ని వంచన చేయడంమినహా మరొకటి కాదు. తనకుతానై యుద్ధాన్ని విరమించడంలోనేమి, ఏవో కొన్ని ప్రాంతాలనుండి సైన్యాలను ఉపసంహరించడంలోనేమి, అయాచితంగా భారత యుద్ధఖైదీలను విడుదల చేయడంలోనేమి- ఇతర కారణాలు ఏమి ఉన్నప్పటికీ- ఈ ప్రచారలక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని చైనా అపనులుచేసింది. ఇప్పుడు పనికిమాలిన ఆయుధాల ఒప్పగింతలలో ఉద్దేశ్యంకూడా ఇదే. అసలు, తమచేజిక్కిన ఆయుధాలు అప్పగిస్తామని కబురుపంపినప్పుడే అది పనికిరాని స్థితిలో మనకు అందుతాయని అనుమానించాం. ఆ అనుమానం నిజమైంది. దానికితోడు ఈ అప్పగింతకు పెద్ద ఉత్సవాన్ని ఏర్పాటుచేయడం, ఆ కార్యక్రమమంతా ఫిలిం తీయడం కూడా ప్రచారంకోసంగాక మరిదేనికి?

నిజంగా మన సాత్తు కాజేయరాదని, మనతో సామరస్యం పెంపొందించుకోవాలని చైనాకు ఉన్నట్లయితే తాము కాజేసిన వీలుపైన సామాగ్రిని ఎందుకు మనకులప్పగించలేదు? బోండిల్లా నుండిదోచుకపోయిన విద్యుచ్ఛక్తి యంత్రాలు, ఆస్పత్రి సామగ్రి, బౌద్ధదేవాలయాల తాలూకు పెండి బంగారునగలు, మందులు, ఆహారధాన్యాలు వగైరా ఎందుకు వాపసుచేయలేదు? చైనా సద్భావాన్ని గురించి లేనిపోని దుర్భ్రమలు పెంచుకొనేటంతి అమాయకులం కాము. గత ఐదేళ్ళ అనుభవంవల్ల చైనా చేష్టలకు అంతరార్థమేమిటో మనకు బాగా తెలిసివచ్చింది.

ఇప్పుడు ఎందుకూ కొరగాని ఈ ఆయుధసామాగ్రిని మనం ఎందుకు ఒప్పగింతపెట్టుకున్నట్లు? ఆశాభంగానికి అవమానానికి గురికావడమేగాక చైనా ప్రచార లక్ష్యానికి చేయూత ఇచ్చినట్లవలేదా అని కొందరు ప్రశ్నించవచ్చు. చైనా అప్పగించబోయే ఆయుధ సామాగ్రి ఏ తీరులో ఉంటుందో మనకు ముందే తెలుసు కనుక ఇందులో ఆశాభంగం పొందడమనేదేమీ లేదు. ఆయుధ సామాగ్రిని అప్పగిస్తాం రండి అని కబురు పంపితేనే మనం వెళ్లాం. మనకు మనమై ప్రాధేయపడలేదు. ఆయుధాలకు బదులు పనికిమాలిన తుక్కు మనకు అందచేసింది అంటే, చైనా తనను, తన మర్యాదను, అంతస్థును అవమానపరచుకున్నదేగాని, ఇందులో మనం పొందిన అవమానమేమీ లేదు.

అదికాక, ఆహ్వానించినప్పుడు ఆయుధ సామాగ్రి తీసుకోడానికి మనం వెళ్ల నిరాకరించినట్లయితే, ప్రచారం రీత్యా అది చైనాకే ఎక్కువ లాభం. తమ ఔదార్యాన్ని గురించి ఇంకా గొప్పగా చెప్పుకునే అవకాశం వారి కిచ్చినట్లయ్యేది. ఇప్పుడలా కాక ఇచ్చిన తుక్కునుస్వీకరించి చైనా నిజాయితీ పట్టి మేడిపండువతు అని ఋజువు చేయగలిగాం. ప్రపంచంకూడా చైనా వంచన ఎటువంటిదో మరోమారు గ్రహించడానికి వీలు కల్పించగలిగాం.

పెరూప్రభుత్వంపై రష్యా కుట్ర!

తాత్కాలికంగా రాజ్యాంగం రద్దు

లియా పెరూ, జనవరి 5: పెరూప్రభుత్వం నేడు దేశమంతటా రాజ్యాంగం లో యివ్వబడిన హామీలను తాత్కాలికంగా ఉపసంహరించింది. దౌర్జన్యవాదుల కుట్ర బైటపడినట్టు వార్తవచ్చిన తర్వాత ఈ సంఘటన జరిగింది.

సుమారు 300 మంది అరెస్టయ్యారు. ఈ కుట్రకు మూలస్థానం మాస్కో అని పెరూ అధికారులు ఆరోపించారు.

సైనికాధికారులు. కమ్యూనిస్టేతర పార అధికారులు, పెద్దపారిశ్రామిక నాయకుల సమూహావధకు ప్రధానపారిశ్రామిక ఫ్యాక్టరీలు; బ్యాంకుల విధ్వంసానికి తీవ్రవాదులు కుట్ర పన్నినట్టు ఇటీవల అభిజ్ఞవర్గాలు తెల్పారు.

డిశంబరు 26 వ తేదీన విప్లవకారులు, పోలీసులమధ్య సంఘర్షణ జరగటంలో దక్షిణ పెరూలోని మాస్కారో 30 రోజులపాటు హామీలు తొలగింపబడ్డాయి.

గత జూలై నెలలో పెరూ ప్రభుత్వాన్ని సైనికప్రభుత్వం యుద్ధంలేకుండా కైవశం చేసుకున్నది.

కమ్యూనిస్టు సంస్థల కార్యాలయాలన్నిటిని శోధించాలని, మూసివేయాలని నేడు పెరూ అధికారులు ఆజ్ఞ జారీచేశారు.

గ్రామాలపట్ల వైద్య కళాశాలల బాధ్యత

తిరుపతిలో కేంద్ర ఆరోగ్యమంత్రి ఉద్బోధ: స్త్రీల హాస్టలుకు శంకుస్థాపన

తిరుపతి, జనవరి 8:

దేశంలోని వైద్యకళాశాలలు బోధనా కేంద్రాలుగా మాత్రమే గాకుండ, పల్లెప్రాంతాల ప్రజల ఆరోగ్యసమస్యలను పరిష్కరించడంలో వారికి సహాయకరముగాను, సేవా కేంద్రాలుగాను అవాలి. అని కేంద్ర ఆరోగ్యమంత్రి డా॥ సుశీలానయ్యర్ నేడిక్కడ చెప్పారు.

శ్రీ వేంకటేశ్వర వైద్యకళాశాల స్త్రీల హాస్టల్ భవనాలకు శంకుస్థాపనచేస్తూ, వైద్యవృత్తికి బాగా తగిన, అర్హులైన విద్యార్థులనే వైద్యకళాశాలల్లో చేర్చుకోవాలని, విద్యార్థులను చేర్చుకోవడంలో కులము వగైరాలవంటి విచక్షణల ప్రభావమేమీ ఉండరాదని డా. సుశీలానయ్యర్ అన్నారు.

హాస్టల్ జీవిత ప్రాముఖ్యతను నొక్కివక్కాణిస్తూ ఆమె ఇంకా ఇలా అన్నారు.

"హాస్టల్ జీవితము క్రమబద్ధమైన జీవితాన్ని పెంపొందిస్తుంది. శిక్షణాత్మకమైన కృషికి సౌకర్యంగా వుంటుంది.

ప్రజలకు సేవ చేయటంలో, విద్యార్థులకు ఆదర్శంగా వుండగల, ప్రజాసేవకు అంకితము కాగల ఉపాధ్యాయు లుండటము ముఖ్యము. డాక్టర్లు ప్రజారోగ్యాన్ని అభివృద్ధిపరిచడంలోను, వ్యాధుల నిరోధించడములోను శ్రద్ధ వహించాలి. రోగాలను చికిత్సచేసే కుదర్పడము కంటే ఇది చాలా ముఖ్యము.

పిల్లలను పెంచడంలో తల్లిదండ్రులు సరైన శ్రద్ధ తీసుకొనకపోవడంలోనే పిల్లలు వ్యాధులకు గురవుతున్నారు. మనకు సక్రమమైన పారిశుద్ధ్య వసతులువుంటే పిల్లలకు వచ్చే వ్యాధులలో 80 శాతం వ్యాధులు పాటంతటపోతవి. తల్లులు ఆరోగ్యంగావుంటే పిల్లలు ఆరోగ్యంగా వుంటారు. జాతి కూడా ఆరోగ్యవంతంగా వుంటుంది. తల్లీ పిల్లలు ఆరోగ్యంగాను,సంతోషంగాను ఉండేట్లు చూడటమే కుటుంబనియంత్రణ లక్ష్యము.'

అంతకుముందు, ఆంధ్రప్రదేశ్ వైద్యశాఖ డైరెక్టరు డా॥ కె. ఎస్ రావు స్వాగతోపన్యాసమిస్తూ, భూమి, భవనాలు ఉచితంగా యిచ్చేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకొస్తే మరికొన్ని ప్రమాణకేంద్రాలను, పిల్లల చికిత్సాలయాలను రాష్ట్రప్రభుత్వం ప్రారంభించదలచిందన్నారు.

కేంద్ర ఆరోగ్యమంత్రి డా॥ సుశీలానయ్యర్ 'ప్రభుత్వ స్త్రీలు-పిల్లల ఆస్పత్రి'కి గూడా ప్రారంభోత్సవంచేశారు. ఈ సందర్భంగా జరిగినసభకు ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖమంత్రి శ్రీ శివరామప్రసాద్ అధ్యక్షత వహించారు.

తిరుపతి పురపాలకసంఘంవారు డా॥ సుశీలా నయ్యర్‌కు పౌరసన్మానపత్రాన్ని సమర్పించారు.

డా॥ నయ్యర్ శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి చెందిన 'విద్యార్థులారోగ్యకేంద్ర'నికి ప్రారంభోత్సవంచేస్తూ, భవనాలకొరతను తీరుకునేందుకు ఒకమార్గముగా, విశ్వవిద్యాలయ అవరణలోనే బహిరంగప్రదేశములో తరగతులను నిర్వహించే విషయాన్ని పరిశీలించవలసిందిగా విశ్వవిద్యాలయ అధికారులకు సూచించారు.

కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్, తిరుపతి పురపాలక సంఘంవారి స్వాగతానికి సమాధానమిస్తూ, స్థానికసంస్థలు, పురపాలక సంఘాలు మహిళలచే నిర్వహింపబడాలని సూచించారు. పౌరులకు అవసరమైన వసతులను కల్పించడములో మహిళలు 'ఆదర్శ పరిపాలకులు' అన్నారు. వైద్య కళాశాల సిబ్బంది, విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ, దయాభావంతో రోగులకు సేవచేసేనైజాతిని వైద్యులు పెంపొందించుకోవా అన్నారు.

కేంద్ర మంత్రులు డా॥ సుశీలా నయ్యర్, శ్రీమతి లక్ష్మీ మీనన్ దక్షిణాదిన పర్యటిస్తున్నారు.

శ్రీ సంజీవయ్యకు వెండితో తులాభారం

రక్షణనిధికి విరాళంగా జోధ్‌పూర్ సంకల్పం

జైపూర్, జనవరి 8: రక్షణనిధికి ప్రధాని శ్రీనెహ్రూ బరువుకు సమానమైన బంగారం సమర్పించిన జోధ్‌పూర్ వస్త్రుతం, కాంగ్రెస్ అధ్యక్షుడు, శ్రీ సంజీవయ్య బరువుకు సమానమైన 147 పౌన్లు వెండిని సమర్పించటానికి సంకల్పిస్తున్నది. శ్రీ సంజీవయ్య జనవరి 11 న లేదీన జోధ్ పూర్ కు వస్తున్నారు. జోధ్ పూర్‌జిల్లా ఇందుకుగాను 1 మణుగు 35 శేర్ల వెండిని సేకరించి యున్నది.

పశ్చిమ గోదావరిలో 8½ లక్షలు

ఏలూరు, జనవరి 8: ప. గోదావరిజిల్లాలో జనవరి 4 వ తేదీనాటికి రక్షణనిధికి రు 8,39-579 రొకముమ్మా 8,207 గ్రామాల బంగారమును వసూలైనదని, జిల్లా కలెక్టర్ శ్రీ జి. ఆర్. నాయర్ ప్రకటించారు. రక్షణనిధి సేకరణ తీవ్రతరము చేసే నిమిత్తం పంచాయతీ రాజ్ ఉద్యోగులను, జిల్లా పరిపాలనాయంత్రాంగాన్ని నియోగించడం జరిగిందని కూడా తెలిపారు.

కర్నూలు జిల్లాలో 4½ లక్షలు

కర్నూలు, జనవరి 5: కర్నూలు జిల్లాలో రక్షణనిధికిగాను రు 4 లక్షలు 62వేల 964-56 న. పై. (4,62,964-56) బంగారు 1312·42 గ్రాములు, రు 109315-00 బాండ్లు వసూలైందని జిల్లా కలెక్టరు ప్రకటించారు.

కడపజిల్లాలో 1½ లక్షలు వసూలు

కడప, జనవరి 4: దేశరక్షణనిధికిగాను కడప జిల్లాలో జనవరి 2 వ తేదీకి 166871 రూ, 28 న.పై.ల నగదు, 375½ గ్రాముల బంగారం, 71180 రూ. రక్షణ సర్టిఫికేట్లు వచ్చాయి.

రక్షణనిధికిగాను అలహాబాద్ మహిళా కాంగ్రెస్ సంఘం ప్రధానమంత్రి శ్రీ నెహ్రూకు నిన్న 1812 గ్రాముల బంగారాన్ని బహూకరించింది.

మహిళా సహాయక సమితి, బవాన్లు ఉపయోగార్థం 150 స్వెట్టర్లు, 60 జతల మేజోళ్లు 62 జతల గ్లేవ్ (చేతుకు ధరించేవి) 12 మఫ్లర్లు, 81 రబాయిలు బహూకరించింది.

ఒక బాలిక బంగారు దిద్దులను, మరో బాలిక బంగారు ఉంగరాన్ని రక్షణనిధికింద ప్రధాని నెహ్రూకు సమర్పించారు.

భారత తటస్థవిధానం

తనకు తాను రక్షించుకొన గలిగినప్పుడే సాధ్యమని రత్నస్వామి

ఎర్నాకులం, జనవరి 7: చైనాలాంటి బలవత్తరమైన దేశంయొక్క బారినుంచి భారతదేశం స్వయంగా తనకు తాను రక్షించుకోజాలదని స్వతంత్రపార్టీ నాయకుడు పార్లమెంటు సభ్యుడు ఆచార్య యం, రత్నస్వామి చెప్పారు.

ఏ కూటమిలోను పాల్గొనలేని తటస్థ విధానం చాల డబ్బు ఖర్చులోకూడినదనీ, స్థైర్యంగా బయటడినప్పుడే యీ తటస్థ విధానం సమర్థంగా నడవగలదనీ యిక్కడ ఒక బహిరంగసభలో మాట్లాడుతూ ఆయన తెలిపారు. భారతదేశం స్వశక్తి మీద నిలబడాలి కోరినప్పుడు తనకు తాను రక్షించుకొన గలిగిన పరిస్థితిలో ఉండాలన్నారు.

విద్యాలయాల్లో కొత్త కార్యక్రమం

జాతీయ సంఘం నిర్ణయం

పిల్లలకు ప్రజాస్వామ్యంపట్ల భక్తిభావం కల్గించే చర్య

న్యూఢిల్లీ, జనవరి 6: వచ్చే సంవత్సరంనుండి ఎంచుకున్న విద్యాలయాల్లో ఒక కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించటానికి యునెస్కోకు సహకరించే భారత జాతీయ సంఘం నిశ్చయించింది.

పిల్లలప్రజాస్వామ్య లక్ష్యాలను అర్థం చేసుకుని వాటియెడ భక్తిభావం కలిగియుండే విధంగా తయారుచేయటానికి ఈ కార్యక్రమం ఉద్దేశింపబడింది.

అంతర్జాతీయ సామరస్య సహకారాలకు యునెస్కో అధ్యర్యంలోని 10 ఏళ్ళ ఆసోసియేటెడ్ స్కూళ్ళ ప్రాజెక్టుకు దోహదకారిగా ఈ కార్యక్రమం నిర్వహింపబడుతుంది.

ప్రారంభంలో ఈ కార్యక్రమం ప్రతి రాష్ట్రంలో ఎన్నుకున్న 20-30 సెకండరీ పాఠశాలలు లేక ఉపాధ్యాయ శిక్షణాకేంద్రాల లేక విస్తరణ సేవాకేంద్రాలలో ప్రారంభింపబడుతుంది. ఈ విద్య ప్రయోగాలను నిర్వహించటానికి జాతీయసంఘం రాష్ట్రాలకు అర్థికంగానూ, బోధనా వస్తువులద్వారాను సహాయంచేస్తుంది. ఈ కార్యక్రమ నిర్వహణలో జాతీయసంఘానికి యునెస్కో మానవవనరులు, విద్యాశాఖల పెద్ద, డా. హార్బట్ అభిప్రాయ సేవలు లభిస్తున్నాయి.

ఈ కార్యక్రమంలో విదేశం గురించి, మానవ హక్కులు, సమితిగురించి తెలుసుకోవటమనే మూడు ప్రధానాంశాలు ఉంటాయి. చరిత్ర, భూగోళం, సివిక్స్ లేక సోషల్‌స్టడీస్‌ద్వారా ఈ ప్రయోగాలను సాగించవచ్చును.

సాంకేతిక విద్యాసంస్థల్లో అదనంగా 11½ వేల సీట్లు

పథకం సిద్ధం: కొత్త సంస్థల ఏర్పాటుకు వీలులేక తలపెట్టిన చర్య

న్యూఢిల్లీ, జనవరి 8: తృతీయప్రణాళిక లక్ష్యాలను సాధించేందుకు ప్రస్తుతం దేశంలో ఉన్న ఇంజనీరింగ్ కళాశాలలను, పాలిటెక్నిక్‌లను నిస్తృతపరచి అదనంగా 11,590 సీట్లు ఏర్పాటు చెయ్యడానికి పథకం తయారు అయిందని తెలిసింది.

ప్రస్తుత అసాధారణ పరిస్థితి దృష్ట్యా ఎక్కువ ఖర్చుతో నూతనసంస్థలను ఏర్పాటు చేసే వీలులేకపోవడంవల్ల ఈ పథకాన్ని రూపొందించవలసి వచ్చింది.

ప్రణాళిక లక్ష్యాలను అనుసరించి ఇంజనీరింగ్ కళాశాలలో 20 వేల సీట్లు, డిప్లొమా కోర్సులలో 40 వేలసీట్లు ఏర్పాటు కావలసి ఉండగా, ఇంజనీరింగ్ కళాశాలల్లో 16920 సీట్లు, డిప్లొమా కోర్సులలో 30139 సీట్లుమాత్రమే లభ్యంకావచ్చునని భావిస్తున్నారు.

ప్రణాళిక మొదటి రెండుసంవత్సరాలలో కొత్తగా ఏర్పాటైన ఇంజనీరింగ్ కళాశాలలను, పాలిటెక్నిక్‌లను, ప్రాంతీయ కళాశాలను, ఉన్న సాంకేతిక విద్యాసంస్థలలో జరిగిన అభివృద్ధినికూడా ఈ సందర్భంలో అంచనా వేయటం జరిగింది.

ప్రణాళిక లక్ష్యాలను సాధించటంలో కలిగే లోటును తీర్చడంకోసం ప్రస్తుతం ఉన్న ఇంజనీరింగ్ కళాశాలలో 3000 సీట్లు, పాలిటెక్నిక్‌లలో 8,950 సీట్లు అదనంగా ఏర్పాటు చెయ్యాలని ఇప్పుడు సంకల్పించారు. ఈ విస్తరణ కార్యక్రమంవల్ల ప్రతిసంస్థలోనూ 300 మంది విద్యార్థులు ఉంటారు. ఈ నెల 12 వ తేదీన న్యూఢిల్లీలో సమావేశం కానున్న అఖిలభారత సాంకేతిక విద్యామండలి తాలూకు సమన్వయ సంఘానికి ఈ ప్రతిపాదనలను అందజేస్తారు.

కొత్తగా ఏడుప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాలలను, రాష్ట్రస్థాయిలో 10 ఇంజనీరింగ్ కళాశాలలను ఏర్పాటు చెయ్యాలని తృతీయ ప్రణాళికలో నిర్దేశించారు. అంతేకాక కొన్ని సంస్థలలో సీట్ల సంఖ్య పెంచాలనీ, ఇంజనీరింగ్, టెక్నాలజీలలో డిప్లొమాకోర్సులు నిర్వహించేందుకు కొత్తగా 80 పాలిటెక్నిక్‌లు నెలకొల్పాలనీ కూడా నిర్ణయించారు. వీటిలో నాలుగు ప్రాంతీయ కళాశాలలు, ఢిల్లీ ఇంజనీరింగ్, టెక్నాలజీ కళాశాల, రాష్ట్రస్థాయిలో ఐదు కళాశాలలు ఏర్పాటై పని ప్రారంభించాయి. 4330 మంది విద్యార్థులకు ప్రవేశం కల్పించే 33 పాలిటెక్నిక్‌లు ఏర్పాటు అయ్యాయి.

ప్రస్తుత అసాధారణ పరిస్థితి దృష్ట్యా సాంకేతిక విద్యాభివృద్ధికి మరోరెండు కొత్త పథకాలను కూడా తయారుచేశారు. ఎరోస్పేస్ టెక్స్, ఇంజనీరింగ్ సైన్సు, మెటలర్జీ, ఏరోనాటిక్స్, కెమికల్ ఇంజనీరింగ్ మొదలైన విషయాలలో పట్టభద్రులైన వారికి కొన్ని కేంద్రాలలో సర్టిఫికేట్ కోర్సులు నిర్వహించేందుకు వీటిలో ఒకపథకం అవకాశం కల్పిస్తోంది. పరిశ్రమలలో పనిచేస్తున్నవారికి పార్ట్-టైమ్ డిప్లొమాకోర్సులు నిర్వహించేందుకు ఈ ప్రణాళికా కాలంలో 25 కేంద్రాలు ఏర్పాటుకావాలని రెండవపథకం సూచిస్తున్నది.

సాంఘిక పరిణామంలో సాహితీపరుల కర్తవ్యం

శ్రీ బెజవాడ గోపాలరెడ్డి
[కేంద్ర సమాచార శాఖామంత్రి]

తెలుగు సీకడలు అనేకమందినుంచి చిలికి కొందామని వచ్చాను. దేశంలోని వివిధ సంస్కృతులను చూసి, విని ఆనందించేభాగ్యం నాకు అబ్బినందుకు ఎంతో సంతోషంగా ఉంది.

రాజమండ్రి— నా స్మృతిలో— నేటి రాజమండ్రి కాకుండా—ఒక రాజమండ్రి నాకు కనిపిస్తుంది. ఎంతోమంది మహామహులు ఈ గౌరవీ తీరానుండి భాషను పోషిస్తూ వచ్చారు. నేనాటి రాజమండ్రికి రాలేదు. కాని నా కానాటి రాజమండ్రియే గోచరిస్తుంది. ఈ పట్టణం మన సాహిత్యానికి, ఆంధ్ర చేతనానికి ప్రధాన నగరంగా ఉండి పూర్వదయా అనుభవిస్తోంజ జరగేదని విస్మరించరాదు. ఈ నాటి రాజమండ్రి మరిన నాటి రాజమండ్రిదాగండని ఎరుస్తున్నాను. చరిత్రలోనిలిచిపోయే జ్యోతులుగా వాడు మహనీయులు సాహితీసేవ చేశారు. వారికి నా జోహారులు.

అనేకమంది రాజకీయవాదులు వస్తున్నారు. చరిత్రగర్భంలో కలిసిపోతున్నారు. భూలోకంలో ఎవరైనా అనుకులున్నారా అంటే కనులేవన్న వేరుకాదు. వారిచిత్ర వారు చనిపోయినా అనేకమంది చిత్రాలలో చిత్రించిపోయారంటే అనుకులే. రాజకీయ వాదులు. హిమాలయాల అంత ఉన్నతంగా కనుపిస్తారు. అది తాత్కాలిక ఔన్నత్యమేకాని వేరుకాదు. వాని కవులు తర తరముల వారిమీదయాలంలో జనందాన్ని, గర్వాన్ని, ఉత్సాహాన్ని కలిగించే రచనలకు మరణంలేదు. కాబట్టి సాహిత్యేత్తల వివువ అరాంటిది. వారు జీవితంలో నున్న ఉద్యోగంలో ఉండవచ్చు, సంఘంలో నొప్పస్థానాన్ని పొందకపోవచ్చు.

కాలిదాసు ఏనాటివాడో మన చారిత్రకవేత్తలు చెప్పుకోవలసివున్నారు. అలాగే వాల్మీకి వారు చరిత్రహీనులే కావచ్చుకాని వారి గ్రంథాలు ముఖ్యంగా హిందువులయ— రామాయణ భారత భాగవతాలు హిమాలయాలను మించిన ఔన్నత్యాన్ని అందుకున్నాయంటే అతిశయోక్తి కాదు— అలాంటి యుక్తుల సంప్రదాయ సంపదించుకో గలిగారు? అలాంటి సాహిత్యత్వాన్ని ఎంతమంది రాజాధిరాజులు సంపాదించారు ? ఆంధ్రసాహిత్యం ఉన్నంత వరకూ—ఆంధ్రసాహిత్యం లభ్యమానంచేసా చెవరూ; యీ గ్రంథాలను విస్మరించేవీలు లేదు; ఇవి మూలం, ఆటపట్టు. నియమం బద్ధులుగా ఉండి సంచరించండని అని హెచ్చరిస్తాయి. కనుక సాహితీవేత్త మనస్సు రహస్యం; అది కాలసంపత్తి. వారిశాశ్వతమైనవైన కార్యం సాధిస్తున్నారు. తక్కినవి తాత్కాలికోద్దేకాలు, ఉత్సాహాలు మాత్రమే. వారు ద్రవ్యం అధికంగా సంపాదించుకోలేక పోవచ్చుకాని వారు తమతరంవారికే గాక భవిష్యత్ తరాలవారికికూడ మార్గం చూపుతారు.

సంఘం మనం అనుకోనంత త్వరగా నడుస్తోంది. ఆశ్చర్యం కలిగించేవిధంగా పరివర్తన చెందుతోంది. రాజకీయంగా అనేక మార్పులొచ్చాయి. అనేక శతాబ్దాలలో జరిగే మార్పులు స్వల్పకాలంలో జరిగిపోతున్నాయి. సంఘ పూర్వ ప్రస్తుత పరిస్థితులను పోలిస్తే ఎంతో ఆశ్చర్యంగేస్తుంది. భాషాలలో కూడా అమితమైన మార్పు వచ్చింది. ఎనిమిదేళ్లు దాటాకవివాహం చేయరాదన్ని ఉన్న ధర్మశాస్త్రమాత్రం నేడు నశించింది. నేడు వీరేశలింగంగారంటే సంఘాన్ని గురించి లంకెపెట్టి చర్చ చేయవలసిన అవసరం ఉందేదనని భావిస్తారేమో !

నేడు పత్రికలకు ఎక్కువ ప్రచారం వస్తోంది. మన ఆంధ్రదేశానికి సంబంధించి ఒకే ఒక దినపత్రిక ఉండేది. నా చిన్నతనంలో అది 3, 4 వేల కాపీలు వేసేవా రనుకుంటా. గ్రుప్పుడనేక దినపత్రికలు వచ్చాయి. వాటి సర్క్యులేషన్‌కూడా 50 వేలకు స్థైగానే వుంది. అనేకమార్పులు వస్తున్నా సంఘంలో మన్న రచయితలు,తిక్కన, పోతనం మాదిరిగా రాస్తామంటే ప్రయోజనంలేదు. తాత్కాలిక సమస్యలపై ప్రచురించే సాహిత్యానికి శాశ్వతత్వం లేదని అనుకుంటా. ఎన్నికలంలో అనేక బుర్రకథలు, డైలాగులు, పాటలు వచ్చాయి. కాని ఎన్నికలయ్యాక ఆ సాహిత్యం కనుపించదు. అలాటి సాహిత్యం కూడ అవసరం కావచ్చు. కాని, నాటివల్ల సాహిత్యవేత్తలౌతున్నవనుకుంటే ప్రమాదం వస్తుంది.

ఈ నాడు సాహిత్యవేత్తలు భవిష్యద్విద్యుల్లు భవిష్యత్తును సృష్టించేవారు. ఒక విధంగా ప్రాచీన సౌందర్య తత్వం దానికి ఉండవలె. భవిష్యత్తులో బహుదూరంగా ఉంటే విషయాలు ఉండవలె. అందువల్ల నుండు నమస్కరించేటప్పు, సాహిత్యం కలకాలం నిండుదేవా. రచయితలు ముందు వెనుకకు దృష్టిని అంటకుండకొని, రచనలు సాగిస్తూనే ఆలోచిస్తున్నారు.

సంఘం పురోభివృద్ధి చెందుతున్న సమయం ముందు వెనుకకు దృష్టి ఆమరం. కృషి చేయాలి. అవిధంగా నూతన వాతావరణాని కనుగుణమైన ఉదాత్త సాహిత్యం వెలువడగలదని ఆశ.

"నేటి చైనా దురాక్రమణ మన దేశానికి సంబంధించినంతవరకు ప్రధాన స్వాతంత్ర్య పోరాటం. భయిలకు ఎన్నిసార్లు ఎంతమందిని ఎదిరించినా ఆది ప్రాంతీయ పోరాటమే. కాని, నేడు స్వాతంత్ర్యపథ్ జారీయు సమైక్యత ఏర్పరిచి ఈ దేశానికి వచ్చిన పెద్ద విపత్తు ఇది. ఈ సమయంలో ఇది పరోక్ష బాధకంగానే ఉండదనూ, లేక దేశభిమానం శాశ్వతంగా దీపింపజేసే రచనలను తయారు చేయడమో కలయికతలో విశ్వయిలకుపోవాలి. అయితే ఈ ఆపర్తుకు రచయితలందరూ ముందుకు వచ్చినట్లయితే ఇందే పొందేదు. ఇదులో నుపోర్త్ర, పంజాబ్‌లు అగ్రగాములుగా ఉన్నాయి. యుద్ధానికి సంబంధించి, హిందీలో రేడియోకు 2 వేలు పాటలు వచ్చాయి. రచయితలు చేయు పిలుపుతో రచనలు పెంచడమేకాక, ప్రాచీన సాహిత్యంలోని వీర రసాత్మక విషయాలను ఏరి, ప్రజలకు అందజేయాలి. ఆ విధంగా మారిన వాతావరణానికి అనుగుణమైన ఉదాత్త సాహిత్యం వెలువడగలదనే ఆశిస్తున్నాను.

"అనేక మార్పులు వస్తున్న సంఘంలో ఉన్న రచయితలు రామ లిక్కిన, పోతనం మాదిరిగా రాస్తామంటే ప్రయోజనంలేదు. తాత్కాలిక సమస్యలపై ప్రచురించే సాహిత్యానికి శాశ్వతత్వం లేకపోవచ్చు. కాని, దాని అవసరం కూడా ఉంది. అయితే ఈ రచనల వల్ల సాహిత్యవేత్తలు పోలుస్తానమనుకుంటే ప్రమాదం వస్తుంది.

సాహితీవేత్తలు భవిష్యత్తును సృష్టించేవారు. వారి విధంగా ప్రాచీన సౌందర్యతత్వం దానికి ఉండవలె. భవిష్యత్తులో బహుదూరంగా ఉండే విషయాలు ఉండవలె. అందువల్ల రచయితలు ముందు వెనుకల దృష్టిని అవరచుకొని, రచనలు సాగిస్తారనే ఆశిస్తున్నాను. సంఘం పురోభివృద్ధి చెందుతోంది. నేడు గ్రాంథిక వ్యవహారభాషపై పెద్ద చర్చ జరగవలసిన సమయం. పత్రికలు, రేడియో—అన్నీ గ్రామ్యమే వాడుతున్నాయి. సాహిత్యగ్రంథాలు వ్రాసేవారు మాత్రం గ్రాంథికం. ముఖ్యం ద్వితీయ ప్రపంచ పోరాటం తర్వాత 20—25 ఏళ్ళలో రచన ఎంతమారిందో చూస్తే ఆశ్చర్యం వేస్తుంది. నేడు గేయ సాహిత్యం కూడ వచ్చింది. ఇప్పుడు ప్రజలకు తాము చదివే దంతా క్లుప్తంగా ఉండాలి. చిన్నకథలు, ఏకాంకికలుకావాలి.ఖండకావ్యాలు, అంతకన్నాదీర్ఘమైతే కష్టం. నన్నయనుంచి 1930 వరకు వేయి ఏళ్లవరకు ఒక్కమాదిరిగా నడచిన సాహిత్యం గత 30 ఏళ్లలోనూ విపరీతమైన మార్పు వచ్చింది. ప్రజావాహినిని కాలదన్ని సాహితీ సేవ చేస్తామనడం మంచిదికాదు. మార్పులు చెందడం సహజమేకాని, అసహజంకాదు మార్పును అవ్వానించవలసిందే. వంఘ దర్శనమే సాహిత్యం అనుకుంటాను.

(రాజమండ్రిలో జరిగిన అఖిల భారత తెలుగు రచయితల మహాసభలో చేసిన ప్రసంగ పాఠమే ఈ వ్యాసం).

లేఖలు

ఏడవ ఫారమ్ కోర్సు

అయ్యా!

7వ ఫారంకోర్సు 12వ తరగతి (స్కైలేటు అధ్యర్థులకు బహుక్లిష్ట సమస్యగా తయారైంది ! మార్చి పరీక్షలో, కొన్ని గ్రూపులు తప్పిపోయినవారు— అక్టోబరు పరీక్షకు కట్టి, సరు (తప్పిన) (గ్రూపులను పూర్తి చేసుకోవచ్చును. కాని, పాఠశాల విద్యార్థులకు, 'రిపర్టు' క్లాసుమార్కులుగాక మోడ్రేషన్'మోడ్రేషన్'అంటూపదిమార్కులు సంగా కలుపుతున్నారు ! అదే స్కైలేటుగా వెళ్లినవారికి కలపటంలేదు ! ఇందువల్

భద్రాది ఆలయ పునర్నిర్మాణం

మంత్రి ఆలపాటి అభిప్రాయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 8: భద్రాచలం దేవాలయంలో రామదాసు కట్టించిన గర్భాలయాది నిర్మాణాలు ఎంతవరకు పుంచాలి, ఎంతవరకు తీసివేయాలనేది నిర్ణయించవలసినది పెద్దలని భద్రాచలం ఇక్కడికి వెళ్లివచ్చిన పురపాలకసంఘం శాఖామంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య చెప్పారు.

ప్రజాభిప్రాయాన్ని గమనించి రామదాసు నిర్మించిన గర్భాలయాది పురాతన నిర్మాణాలు శిథిలమయ్యేవరకు ముట్టుకోరాదని పూర్వపు మంత్రివర్గము అప్పటి దేవాదాయ శాఖ మంత్రిని ఆదేశించిన సంగతి ఆంధ్రపత్రిక పాఠకులకు విశదమే. శ్రీఆలపాటి వెంకట్రామయ్య భద్రాచలం నుంచినీటి సరఫరా పథకమునుంచి యాత్రికులకు పుట్టపాలకు అధికముగా కుళాయిలుపెట్టి అందిస్తారని అక్కడ వివరించేవారికి దబ్బుకిడేవే ఇస్తారని చెప్పారు. మురుగునీటి సౌకర్యానికి తగు సహాయము కృషి చేయవలసిందిగా అమ్మంజిల్లా పరిషత్ అధ్యక్షులకు చెప్పామన మంత్రి అన్నారు.

జీర్ణోద్ధరణసంఘం ఆధ్వర్యాన శిథిలు చూపుతున్న ప్రతిభను ప్రశంసిస్తూ జీర్ణోద్ధరణ కార్యక్రమానికి ప్రజలు ఇతోధికముగా తోడ్పడాలని కోరుతున్నామన్నారు.

రాజధాని వార్తలు

అదిలాబాద్ జిల్లాలో రోడ్ల నిర్మాణం

రు 6,11,112 లు మంజూరు

హైదరాబాద్, జనవరి 7: అదిలాబాద్ జిల్లా స్థానియసంఘం జిల్లాలో రోడ్ల నిర్మాణమునకు తెలంగాణా ప్రాంతీయసంఘం నిధికింద రు 6,11,112 లు మంజూరు చేశారు.

గ్రామీణ నీటి సరఫరా పథకమునకు ప్రతి ఎంపికయ్యే సమితికి రు 10,000 లు మంజూరు చేశారు.

పెండెల్‌వాడ, నడ్డయి, బెల్లంపల్లి, ఖానాపుర తాలూకాల జిల్లాపరిషత్ పాఠశాలలకు సైన్సు పరికరాలు నిమిత్తము రు 1000 చొప్పున మంజూరు చేశారు.

ఉస్మానియా సెనెట్

హైదరాబాద్, జనవరి 8: శ్రీయుతులు కిషన్ సుబ్బారెడ్డి (కాంగ్రెసు) శ్రీ వి. పి. రాఘవాచార్యులు (స్వ) ఆంధ్రప్రదేశ్ విధాన పరిషత్ సెనెటు జనరల్ వర్గమునుండి ఉస్మానియా విశ్వవిద్యాలయం సెనెట్ సభ్యులుగా ఎన్నికైనారు. రెండు స్థానాలకు ముగ్గురు నామినేషన్లు వేశారు. మూడో అభ్యర్థి శ్రీమతి పైజున్నిసా బేగం ఓడిపోయింది.

విక్రయం పన్ను విధింపుపై విచారణ

ఫిబ్రవరిలో నివేదిక: ఆర్థికమంత్రి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 8: ఆంధ్రప్రదేశ్‌లో విక్రయంపన్ను నిధింపు విధానముపై శ్రీ పి. ఎస్. లోకనాథం నేతృత్వాన ఫిబ్రవరి మొదటివారములో ప్రభుత్వానికి సమర్పించబడ్డదనుంది ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు ఇక్కడ చెప్పారు.

తెలంగాణా, రాయలసీమ, నెల్లూరుజిల్లాలో లోకనాథం పర్యటన పూర్తి అయిందని, మిగతా జిల్లాల్లో పర్యటన ఈ నెలాఖరుకు పూర్తి అవుతుందని ఆయన అన్నారు.

పన్ను విధింపును ఒక పద్ధతిలో పెట్టాలనేది ప్రభుత్వం సంకల్పమని, అవసరమైన వారికి సహాయం చూపించి నిధికయం పన్నుద్వారా అధిక ఆదాయం రాబట్టడము లక్ష్యమని ఆర్థికమంత్రి అన్నారు.

అసాధారణ పరిస్థితి ఏర్పడినప్పటికి తృతీయ ప్రణాళిక మూడవ సంవత్సరములో (1963–64) పెట్టబడిన రు 55 కోట్లు పుండగలదని తమ వాటా రు 33 కోట్ల వరకు పుండవచ్చని కేంద్రము సూచించినట్లు శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు. రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలి 1963–64 లో రు 4 కోట్లు ప్రజా బుణము చేస్తుందన్నారు.

సహకార సేద్యము గూర్చి అడుగగా ప్రభుత్వము ఆ సిద్ధాంతమునకు కట్టుబడి పుంటుందనీ అయితే వాస్తవ పరిస్థితులను బట్టి పోవలసి వున్నందున భారీగా ముందుకు పోవడానికి వీలుపుందదని అన్నారు.

"నేను విఘాతకపోషిలిన్నును. అయితే దానికి ప్రజాజీవితానికి సమన్వయం పుండాలనే వాడిని" అని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

వినియోగదార్ల సహకార సంఘాల ప్రతిపాదనకు యన్. జి. ఓలు చూపుతున్న ఆసక్తి ప్రోత్సాహకరముగా పుందని కూడా ఆర్థిక మంత్రి అన్నారు.

ప్రాథమిక ఉపాధ్యాయుల తగ్గింపు

హైదరాబాద్, జనవరి 7: దేశములో అసాధారణ పరిస్థితి ఏర్పడినందున ప్రాథమిక ఉపాధ్యాయుల తగ్గింపు పుండకూడదని అఖిల భారత ప్రాథమికోపాధ్యాయ సమాఖ్య కేంద్ర విద్యా మంత్రి డాక్టర్ కె. శ్రీమాలీకి విన్నవించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి నిర్ణయం ఫలితముగా ప్రాథమిక ఉపాధ్యాయులలో నగుము మందికి ఉద్యోగాలు ఊడనున్నందున ఈ విజ్ఞప్తి చేయడము జరిగింది.

తెలంగాణా ప్రయివేట్ పాఠశాలల మహాసభ

హైదరాబాద్, జనవరి 7: తెలంగాణ ప్రాంతములోని ఎయిడెడ్, ప్రయివేటు పాఠశాలల యజమానుల సమావేశము జనవరి 16, 17 తేదీలలో రాంకోటి, సరోజినీదేవిహాల్లో జరుగుతుంది. రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు ప్రారంభిస్తారు. డాక్టర్ జి. ఎస్. మేల్కోటే అధ్యక్షత వహిస్తారు.

రాజభవన్ వార్తలు

హైదరాబాద్, జనవరి 7: మేయర్ రాణీ కుముదినీదేవి ఉదయం గవర్నరును, శ్రీమతి రాజకుమారి శ్రీ వగీశ్‌ను కలుసుకున్నారు.

సలార్‌జంగ్ మ్యూజియం బోర్డు సమావేశానికి గవర్నరు అధ్యక్షత వహించారు.

సాయంత్రం గవర్నరు రవీంద్రభారతి థియేటర్‌లో నీరేశలింగం స్మారక వుత్సవాలను ప్రారంభించారు.

టిబెటన్ నిర్వాసులరాక

ట్యూటింగ్ (నేఫాలో సియాంగ్‌డివిజన్), జనవరి 5: చైనీయులు వెనుతిరిగిపోయిన తరువాత 30 మంది టిబెటన్లు సరిహద్దు దాటి ట్యూటింగ్‌కు నిర్వాసులుగా వచ్చారని నేడు తెలియవచ్చింది.

ప్రజాస్వామిక పద్ధతులు విఫలమైతే....

దండబలంతో దౌష్ట్య ప్రతిఘటన: రాష్ట్రపతి వెల్లడి

జాతీయైక్యత రక్షణ ఆవశ్యకత వివరణ

పాట్నా, జనవరి 8:

ఇతర దేశాలతో వ్యవహారాలలో భారతప్రజాస్వామిక విధానాన్ని విధిగా అనుసరించాలని, ఒకవేళ అది నిష్ఫలమైపోతే జరిగిన తీవ్ర కృషి బూడిదపోసిన పన్నీరయి మార్గాంతరం లేకపోతే ఇక దౌష్ట్యాన్ని దండబలంతో ఎదిరించాలని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడిక్కడ పేర్కొన్నారు.

బిహార్‌లోని ప్రముఖ కళాశాల అయిన పాట్నాకాలేజి శత వార్షికోత్సవాలకు అధ్యక్షత వహించిన సందర్భంలో డాక్టర్ రాధాకృష్ణన్ ప్రసంగిస్తూ యువతీయువకులు సమరంలో పిలిచి పోదాలన్నారు.

చైనా అని పేరుపెట్టి చెప్పకపోయినా డాక్టర్ రాధాకృష్ణన్ భారత సరిహద్దులపై శత్రుల్రాక్రమణగురించి ప్రస్తావించి, మన గౌరవ ప్రభ్యాతులు కాపాడుకోవలసిన ఘడియ వచ్చింది. కాబట్టి మొత్తం జాతి ఒక్కటై నిలిచి దురాక్రమణను ఎదిరించాలని ఉద్బోధించారు.

కులమతవర్గ వర్ణరాష్ట్ర విభేదాలను విసర్జించి అందరం భారతీయులం అని గ్రహించే సమయం చైనాదురాక్రమణతో వచ్చిందన్నారు. భారతజాతి ఐక్యతను, వ్యక్తిత్వాన్ని కాపాడాలని ఉద్బోధించారు.

"మానవులలోని ద్వైతత్వం గ్రహించజేసేదే విజ్ఞానమే విద్య. మానవుని క్రమశిక్షణ వాస్తవాలను తెలుసుకొనేందుకు తోడ్పడాలి. అదే ప్రజాస్వామ్యం పరమార్థం. భారత సంస్కృతికి ప్రాణప్రదికి అది. పాట్నా విశ్వవిద్యాలయ విద్యార్థులు ప్రజాస్వామ్యపు ప్రతినిధికలు గ్రహించి, సౌభ్రాతృత్వం పెంచుకోగలరని ఆశిస్తున్నాను. నాగరికుడు తా నితరులకంటె ఘనుడని అనుకోడు' అని డాక్టర్ రాధాకృష్ణన్ తమ ప్రసంగ క్రమంలో పేర్కొన్నారు.

ప్రజాస్వామిక లక్ష్యాలు కలవారికి వినయ విధేయతలు అవసరమని, ప్రజాస్వామ్య వాదిని ఒకచెంప చెప్పకొంటూ వేరొకచెంప జాగ్రత్త పర్చించదలచితే అది మోసమే అవుతుందని రాష్ట్రపతి హెచ్చరించారు.

పాట్నా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డాక్టర్‌జార్జి జాకబ్ డాక్టర్ రాధాకృష్ణన్‌కు ఇంతకుముందు సాగతమిస్తూ నిర్భయత్వము, దృఢ సంకల్పము, ఓర్పు దక్షతలు మూర్తీభవించిన మహా విద్యావేత్తగా ఆయనను అభివర్ణించారు.

డా॥ మూల్పూరిరంగయ్య మృతికి అల్లూరి సంతాపం

హైదరాబాద్, జనవరి 8: శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు శీల్లా ప్రకటిస్తున్నారు: డాక్టర్ మాల్పూరిరంగయ్య పశ్చిమ గోదావరి జిల్లా కాంగ్రెసు నాయకులలో ముఖ్యులు. సతీ సమేతంగా అన్ని జాబితాలో ద్య మాలలో సాల్గొని గొప్పత్యాగాలు చేసినవారు. సంఘ సంస్కర్తలు. కాంగ్రెసుకు దేశానికి గూడా చిరకాలము సేవచేశారు. వారిమరణము నాకు చాలా దుఃఖాన్ని కలుగచేసింది' చిరకాలము కలిసి పనిచేశాము. వారి కుటుంబానికి నా హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాను."

మహబూబ్‌నగర్ జిల్లా మార్కెటింగ్ సొసైటీ

హైదరాబాద్, జనవరి 7: మహబూబ్‌నగర్‌జిల్లా సహకారమార్కెటింగ్ సొసైటీ పాలకసంఘం గతవారం సమావేశమై శ్రీ పి. వెంకటరెడ్డిని అధ్యక్షులుగాను, శ్రీ డి. కె. సత్యారెడ్డిని ఉపాధ్యక్షులుగను, శ్రీ ఇ. పాపిరెడ్డిని కోశాధికారిగను ఎన్నుకున్నారు. శ్రీ సి. నరసిరెడ్డి, శ్రీ డి. మురళీధరరెడ్డి కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

శ్రీ మెహిదీనవాజ్ జంగ్ రాక

హైదరాబాద్, జనవరి 8: గుజరాత్ గవర్నరు శ్రీ మెహిదీనవాజ్ జంగ్ నిన్న హైదరాబాద్ వచ్చారు.

డాంగే నివేదికపై కార్యవర్గం చర్చ

వచ్చే నెల 17 న ఢిల్లీలో సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 7: భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్రకార్యవర్గం వచ్చేనెల 17 వ తేదీన ఇక్కడ సమావేశమవుతుందని నేడు ప్రకటించారు.

ఐరోపాలో నాలుగువారాలపాటు పర్యటించి వచ్చిన పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎ. డాంగే సమర్పించేనివేదికను కార్యవర్గం పరిశీలిస్తుంది.

క్రితంపారి సమావేశమైనప్పటినుంచి ఇంత వరకూ దేశంలో కలిగిన రాజకీయపరిణామాలను కూడా ఈ సమావేశం చర్చిస్తుంది.

భారత్ వైఖరికి రష్యా, ఇటలీల సమర్థన

బొంబాయి, జనవరి 7: రష్యాలోను, బ్రిటన్ తదితర ఐరోపారాజ్యాలలోను పర్యటించివచ్చిన భారత కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎ. డాంగే, పార్టీ మహారాష్ట్రశాఖ సభ్యులకు తన అనుభవాలను అభిప్రాయాలను తెలియజేశారు.

చైనా–భారత్ సరిహద్దులో సెప్టెంబరు ఎనిమిదవతేదీ పూర్వపుస్థావరాలను పాటించాలనే భారత్‌వాదాన్ని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ, బ్రిటిష్, ఇటాలియన్ కమ్యూనిస్టులు బలపరుస్తున్నట్లు శ్రీ డాంగే తెలియజేశారు.

మద్రాసు రాష్ట్రంలో 10వస్టాండర్డ్ పరీక్షలు

విద్యార్థులను సెలక్షన్‌లలో తప్పించరాదు: డి. పి. ఐ. ఆదేశం

మద్రాసు, జనవరి 8: 10 వ స్టాండర్డు చదువుతున్న విద్యార్థులను ఎవరిని ఈ సంవత్సరం పెద్దపరీక్షలకు పోకుండా సెలక్షన్ పరీక్షలలో తప్పించవద్దని మద్రాసు రాష్ట్రంలోని అన్ని హైస్కూళ్ళకు రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టరు ఒక ఆదేశాన్ని పంపించారు.

ప్రవర్తన బాగుండదని సందర్భాలు, క్రమశిక్షణలేకుండా ప్రవర్తించిన సందర్భాలుపుంటే తప్ప, ఏ విద్యార్థిని పరీక్షకు పోకుండా ఆపరాదనిగూడా ఆయన పేర్కొన్నారు.

దేశంలో అత్యవసర పరిస్థితిని పురస్కరించుకొని ఈ ఆదేశం జారీచేయబడిందని వివరిస్తూ ఆయన కాగా ఇట్లా అన్నారు: రక్షణ బలాలలో చేరడానికి ఎవరికైనా కనీసపు విద్యార్హత ఎస్. ఎస్. ఎల్. సి యే. ఆ పరీక్షకు హాజరై పరీక్ష అయినా, తప్పినా, సైన్యంలో చేరడానికి మనకివస్తారు. సైన్యంలో అనేక హోదాలలో అట్టవారు చేసే పనిచేయగల అవకాశముంది. అందువల్ల ఇప్పుడు 10 వ స్టాండర్డు విద్యార్థులను పరీక్షలకు పోనీయకపోతే, దేశంలోని అంగబలం అవసరంగా వృథా అయిపోతుంది."

శ్రీ యన్. వెంకటయ్య మృతి

హైదరాబాద్, జనవరి 8: విజాంభుగర్ ఫాక్టరీ జనరల్ మేనేజరు శ్రీ యన్. వెంకటయ్య ఖాళ ఉదయం సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో చనిపోయారు. గత అక్టోబరు మండి వీరు ఉబ్బసము వ్యాధితో బాధపడుతూ చికిత్స నిమిత్తము ఆస్పత్రిలో చేరారు. వయస్సు 53 సంవత్సరాలు. వీరికి భార్య, ఇద్దరుకుమార్తెలు. ముగ్గురు కుమార్తెలు, వృద్ధురాలు తల్లిపున్నారు. శ్రీ వెంకటయ్య ఆంధ్రశాసనసభతో సభ్యులుగా పుండేవారు. శ్రీ వెంకటయ్య మరణవార్త తెలియగానే ఫాక్టరీ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ విశల్‌రావు, ఇతర పుద్యోగులు ఆస్పత్రికివెళ్ళి చూచివచ్చారు. శవాన్ని వారి స్వస్థానము మార్కాపురానికి తీసుకొనివెళ్ళారు.

చైనాకు రహస్యాలు చేరవేసే పంచమాంగదళ నిర్మూలనం

నెల్లూరులో డా॥ గోపాలరెడ్డి ప్రసంగం: ఉద్ధృతకృషికోసం జిల్లాలో పర్యటన

(స్వకీయ విలేఖరు)

నెల్లూరు, జనవరి 8: చైనాను ఎదుర్కొనేందుకు ప్రజలంతా పరస్పర అపోహలను విస్మరించి, సమైక్యంగా నిలబడాలి. దేశద్రోహకరంగా చైనాకు యిక్కడి సమాచారాన్ని చేరవేస్తున్న పంచమాంగదళ సభ్యులను నిర్మూలించాలి, అని కేంద్ర బోర్డ్ కాస్టింగ్ సమాచార శాఖల మంత్రి డా॥ బి. గోపాలరెడ్డి గత సాయంత్రం యిక్కడి చెప్పారు.

యుద్ధకృషిని పెంపొందించే నిమిత్తము నెల్లూరుజిల్లాలో పర్యటించేందుకు మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి నిన్న ఉదయం యిక్కడకు వచ్చారు. కలెక్టరు కార్యాలయములో జరిగిన జిల్లా ప్రజారక్షణ సంఘ సమావేశానికి అధ్యక్షతవహించారు. ఆ సమావేశంలో సభ్యులకు పరిస్థితి వివరించారు.

తరువాత సాయంత్రం జిల్లారక్షణ సంఘం వారు, భారీబోర్డు అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన బహిరంగసభలో మాట్లాడుతూ డా॥ బెజవాడ గోపాలరెడ్డి యింకా యిలా చెప్పారు:

"అక్టోబర్ 20 వ తేదీ ఆగస్టు 15 వ తేదీవలెనే ముఖ్యమైన, చరిత్రాత్మకమైన దినము. అక్టోబర్ 20 వ తేదీన చైనా మన దేశంపై దాడి జరిపింది. గత కొన్ని వేల ఏండ్లుగా చైనాతో మనం స్నేహంగా వుంటున్నాము. మన భూభాగాన్ని 'స్వాహా' చేయాలనే ఉద్దేశముతో నేడు చైనా మనదేశంపై దాడి జరిపింది.

చైనా జరిపిన దాడి ఫలితంగా అన్ని పార్టీలు సమైక్యంగా, సౌభ్రాతృత్వముతో దురాక్రమణదారును తరిమికొట్టేందుకు ఒక్కమాటపై నిలిచాయి. చైనాతో పోరాడటానికి మనకు అవసరమైన ఆయుధాలు వగైరా అన్నీ సరఫరాచేసేందుకు, మనకు సహాయంచేసేందుకు కొన్ని దేశాలు ముందుకొచ్చాయి. మన సరిహద్దులను సంరక్షించుకునేందుకు మనము సదా అప్రమత్తులమై వుండాలి. గోడలో బొరెలు వుండవచ్చు, ఆ బొరెలలో హానికరములైన పాములు వగైరా విషకీటకాలుంటవి. ఆ విష కీటకాదులను మనము ముందు నిర్మూలించాలి. అదే విధంగా చైనావారు పర్వతపు లోయలలో దాక్కొని యింకా అక్కడే వుంటున్నారు. వాళ్ళను మనము వెనక్కు తరిమివేసి, ఎల్లప్పుడు జాగరూకులమై వుండాలి.

చైనా తన రేడియో కేంద్రంనుండి ఎప్పుడూ తప్పుడు ప్రచారాన్ని కొనసాగిస్తూవున్నది. తమ తప్పుడు ప్రచారమును నిజమని అందరూ విశ్వసించేట్లు చేయాలని వారి ఉద్దేశము. మన రేడియో కేంద్రము ఎప్పుడూ అలాంటితప్పుడు వార్తలను ప్రసారం చేయలేదు' వాస్తవమైన విషయాలను, అంకెలను మాత్రమే ప్రజలకు ప్రసారము చేస్తున్నది. మన ప్రభుత్వానికి సమాచారము చేరడానికి ముందే, పెకింగ్ రేడియోద్వారా ఆ సమాచారం వివరాలు యిక్కడి కివస్తున్నాయి' యిక్కడి సమాచారాన్ని చైనాకు చేరవేసే టటువంటి దేశద్రోహులు, పంచమాంగదళ సభ్యులు వున్నారని యిందువల్ల ఋజువు అవుతున్నది.

ఇది మానసిక సంబంధమైన యుద్ధమని పిలువబడుతుంది. కుల, మత, పార్టీలనే భేదము లేకుండా మనలో యీ యుద్ధము సమైక్యతా, సౌభ్రాతృత్వమును కల్పించింది. చైనావల్ల ఏర్పడిన ప్రమాదాన్ని తొలగించుకునేవరకు యీ సమైక్యతా, సౌభ్రాతృత్వాలను మనము నిలుపుకోవాలి. మీ హృదయము మంచిదిగా వుండాలి. డబ్బు, బంగారము విరాళాలుగాయిచ్చి దేశమాతపట్ల ప్రేమను చూపాలి

భారత్ జనాభా 45 కోట్లు, చైనా జనాభా 60 కోట్లు. మనకంటే చైనా జనాభా ఎక్కువ. భారత్‌ను ఆక్రమించుకొని, ఆసియాలో కమ్యూనిస్టు నాయకత్వాన్ని స్థాపించుకోవాలని రష్యాకంటే కూడా పెద్దగావుండి రష్యాపైకూడా అధిపత్యము వహించాలని చైనా అభిమతము, భారత్‌ను ఆక్రమించుకుంటే, యితర చిన్నరాజ్యాలను 'స్వాహా' చేయడం సులువని చైనా భావించింది. ఆ ఉద్దేశంతోనే చైనా సింకియాంగ్, మాంచూరియా, టిబెట్, మంగోలియాలను ఆక్రమించుకుంది.

భారత్‌పై చైనా చెడ్డనూపు పడింది. ఎందుకంటే మనము ప్రణాళికద్వారా అన్ని రంగాలతో అభివృద్ధిని సాధించుకుంటూ పైకి వస్తున్నాము. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధిని నాశనము చెయ్యాలని కమ్యూనిస్టులదురుద్దేశము.

నెల్లూరు, కొవ్వూరుతాలూకాలను పెన్నార్ నది నీరుచేస్తున్నట్లు, మెక్‌మెహన్ రేఖికి, హిమాలయాలకు ఒకవైపున చైనా, మరొకవైపున భారతదేశాలున్నవి.

చైనావాళ్ళు గణాంకాలుచూపి, "బ్రిటిష్ వాళ్ళు లడఖ్ ప్రాంతంలో మాదేశపు వైపు ప్రాంతాన్ని మా పూర్వీకులనుండి ఆక్రమించుకున్నారు" అని అంటూ ఆ ప్రాంతము మాది అంటున్నారు. నీఫా ప్రాంతంలో తాము ఆక్రమించుకున్న ప్రాంతాలనుండి వెళ్లిపోతూ కూడా లడఖ్‌తో చైనాదిఆనవున్న ప్రాంతం తమదని అంటున్నారు. 1959 నవంబర్ నాటి రేఖికి వెళ్లిపోతామని చెబుతున్నారు. కాని వాళ్ళు చెప్పేవాస్తవిక అధీనరేఖ అంటే ఏమిటో స్పష్టంగా తెలియడంలేదు' అంత గందరగోళంగావుంది వాళ్లు చెప్పేది. మంచులో కుప్పబడివుండేవి పెద్ద పర్వతాలలో వల్యే రాళ్ళులేవు.

చైనా బక మాటలపై విలువడం లేదు. లడక్‌లో చైనా యిబ్బందిని కల్పిస్తున్నది. చైనా కిట్టి స్తున్న యీ లడఖ్ తగాదా "రావణాసుర కాష్ఠం."

చైనాలో బప్పందానికి రావడం అనుకునేంత సులువుకాదు. ఆత్మగౌరవానికి భంగకరంగా వ్యవహరించరాదు, దేశగౌరవానికి భంగకరంగాశాంతి ఒప్పందాన్ని కుదుర్చుకోరాదని భారతప్రభుత్వము నిర్ణయించుకున్నది. చైనా యుద్ధ విరమణ ప్రకటించినంత మాత్రాన మనము జాగ్రత్తగా వుండజాలము. మనదేశాన్ని రక్షించుకునేందుకు మనము సదా ప్రయత్నించాలి. చైనా మన జవిన్నిద్దికి తెచ్చిపెట్టిన యీ అవరోధాన్ని ఎప్పుడు అధిగమించగలమో మనకు తెలియదు. గనుక మనము జాగ్రత్తగా వుంటూ, రక్షణ చర్యలను పటిష్టంచేసి, ప్రణాళికలను విజయవంతలగా అమలు జరుపుకుంటూ దేశాన్ని రక్షించుకోవాలి.

చాలాకాలంనుండి మన జాతీయనాయకులు జాతీయ సమైక్యతను సాధించేందుకై ప్రయత్నిస్తున్నారు. అయితే చైనా దాడిజరిపి, మనలను అచిరకాలంలోనే సమైక్యపరచింది. దక్షిణాదిన ద్రవిడమున్నేట్ర కజగం నాయకుడు శ్రీ అన్నాదురై; పంజాబ్‌లో శ్రీ తారాసింగ్ ప్రత్యేకరాష్ట్రాలు కావాలన్న వినాదాలను విడనాడి, యీ ఆపాంతర స్థితిలో ప్రభుత్వంతో కలిసికట్టుగా నిలిచారు.

20 కోట్లమంది ప్రజలు పాలమైనా చైనా అధ్యక్షుడు ప్రపంచాభిప్రాయాన్ని లక్ష్యపెట్టడం. ఎందుకంటే మిగిలిన 40 కోట్ల జనాభాతో నేతృప్తిపడుతాడు. ఈ విషయాన్ని చాలా నిర్దాక్షిణ్యంగా చైనా అధ్యక్షుడే అమితగర్వంతో అన్నాడు కూడా.

లడక్, సిక్కిమ్, భూటాన్, నేపాల్, నీఫా ఈ ఐదు ప్రాంతాలు చైనాకు కిటికీలవంటివి. వీటిద్వారా భారత్‌పై చైనా తొంగిచూస్తున్నది. ఆ కిటికీలలోనుండి భారత్‌లోని పరిస్థితిని గమనిస్తున్నది.

కనుక చైనా ప్రచారంచేసే తప్పుడు వార్తలను ప్రజలు నమ్మరాదు. అవసరమైన అలాంటి ప్రచారాలను గూర్చి మాట్లాడకూడదు; వాటిని యితరులకు చేరవేయరాదు. నిరుత్సాహపరచే తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దు; అలాంటి సంభాషణలను కూడా ప్రోత్సహించవద్దు. ఇందుకు విరుద్ధంగా నడచుకుంటే, అదే శత్రువుకు బలాన్ని, మద్దతును యిచ్చినట్లవుతుంది.

చైనా–భారత ఘర్షణ సరిహద్దులకోసం చేసే యుద్ధం కాదు. దేశానికే ప్రమాదకరమైన యుద్ధము. గనుక దేశాన్ని రక్షించుకునేందుకు ప్రజలు తమ యిష్టానుసారం విరాళాలిచ్చి, దురాక్రమణనుండి మనదేశాన్ని పరిరక్షించాలని విజ్ఞప్తిచేస్తున్నాను.

ప్రజాస్వామ్యం క్రింద జీవించడంచాలా లేక నియంతృత్వముక్రింద బ్రతుకడంచాలా ప్రజలైన మీరే నిర్ణయించుకోండి."

స్వాగతం

కేంద్రసమాచార, బ్రాడ్‌కాస్టింగ్ శాఖల మంత్రి డా॥ బెజవాడ గోపాలరెడ్డి నిన్న ఉదయం యిక్కడకు రాగానే రైల్వేస్టేషన్‌లో వారికి నెల్లూరుజిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎస్. చంద్రశేఖరరెడ్డి, జిల్లాకలెక్టరు శ్రీ ఎం. వి. రాంగోపాల్, పోలీసు సూపరింటెండెంట్ శ్రీ సి. వి. జి. క్రిష్ణస్వామి, అసిస్టెంట్ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ప్రకాశరావు, శ్రీ జగదీశన్ (ఆర్. డి. ఓ.), మునిసిపల్‌కౌన్సిల్ ఇన్‌చార్జి ఛైర్మన్ శ్రీ పి. లక్ష్మణగుప్త, శ్రీ ఎం. వి. కృష్ణారెడ్డి (ఎం. ఎల్. సి.), శ్రీ చైతన్య పెంచయ్య (ఎం. ఎల్. ఎ.), కొవ్వూరు సమితి అధ్యక్షుడు శ్రీ కె. చిన్నపులిరెడ్డి, పరిషత్ కార్యదర్శి శ్రీ పి. మల్లికార్జునప్ప, నెల్లూరు మున్సిపల్ కమిషనర్, పత్రికావిలేఖరులు స్వాగతం చెప్పారు. జిల్లా కలెక్టరు, జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఆనెం సంజీవరెడ్డి జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎస్. చంద్రశేఖరరెడ్డి, కార్యదర్శి పి. మల్లికార్జునం. ఆర్. డి. ఓ. శ్రీ జగదీశన్ నెల్లూరు జిల్లా జర్మటనలో మంత్రి వెంట వున్నారు.

శ్రీ పి. తిమ్మారెడ్డి అధ్యక్షోపన్యాసమిస్తూ, కమ్యూనిస్టులు 'హిరణ్యకశిపులవి, భారతీయులు ప్రహ్లాదుని వంటివారని పోల్చారు. చైనా దురాక్రమణను ఖండిస్తూ, విశ్వమిత్రుని యజ్ఞాన్ని పరిరక్షించేందుకు, రాక్షసులతో పోరాడేందుకు దశరథుడు రామలక్ష్మణులను పంపినట్లుగానే, చైనాదురాక్రమణదారులనెదిరించి మాతృభూమిని రక్షించుకునేందుకు తమతమయువకులను పంపవలసిందిగా ప్రజలకు సమర్పించారు.

అదనురాగానే కోల్వేజీపై సమితి సేనల దండయాత్ర

బంచ్ వెల్లడి: కనియామా పట్టణం ఆక్రమణ: షోంబేకి బ్రిటన్ మద్దతు

ఎలిజబెత్ విల్లినుంచి షోంబే ఎందుకు పారిపోయింది థాంట్‌చే పరిశీలన

ఎలిజబెత్‌విల్లి, జనవరి 8:

అవసరమని తోచినప్పుడు పరిస్థితులు అనుకూలించి నప్పుడు సమితిసేనలు కోల్వేజామీదకు గూడా పోగలరని సమితి ప్రతినిధి శ్రీ రాల్ఫ్‌బంచ్ ఇచ్చట పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ స్పష్టంచేశారు.

శ్రీ బంచ్ నేడు ఇక్కడనుండి లియోపోల్డ్‌విల్లికి ఒకటిరెండు రోజులదేరుతున్నారు. కటాంగాలో సమితి నడిపిన చర్యలను స్వయంగా పరిశీలించేందుకుగాను ఆయన ఇక్కడికి మొన్నవచ్చారు.

రాగానే ఆయన నిన్న జడ్‌విల్లీలోను, కిపూషిలోనువున్న సమితిబలాలను పరామర్శించి వచ్చారు. లియోపోల్డ్‌విల్లికి బయలుదేరేముందు ఎలిజబెత్‌విల్లిప్రాంతంలోని సమితి సేనలను సందర్శిస్తారు.

ఇక్కడ పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ సమితి శ్రీ షోంబేతో మంతనాలకు దిగదని, ఎలిజబెత్‌విల్లినుంచి ఆయన వెళ్ళిపోడంలోవున్న అర్థంఏమిటో తేలవలసివున్నదని, సమితి ప్రధానకార్యదర్శి ఇప్పుడు దానిగూర్చి గట్టిగా పరిశీలనచేస్తున్నారని శ్రీ బంచ్ విశదం చేశారు.

ఐక్యరాజ్యసమితిలోగూడా శ్రీ షోంబేతో మంతనాల విషయమై ఇట్టిప్రకటనే విన్నవెలువడింది. సమితి అధికారి ఒకరు మాట్లాడుతూ శ్రీ షోంబే వలదురహస్యాలు ప్రధాన కార్యదర్శిచే పరిశీలింపబడుతున్నట్లు తెలియజేశారు.

కటాంగాలో భూదగ్ధవిధానాన్ని శ్రీ షోంబే గాని, మరిఎవ్వరుగాని అమలుపరిస్తే సహించదు. అవసరమైనప్పుడు ఆవిధంగా అవసరమైతే ఉన్నిచర్యలను అవలంబిస్తుంది. అటువంటి విధానాన్ని అమలుజరిపే ఉద్దేశంలో ఏ కటాంగాఉద్యోగి ఎలిజబెత్‌విల్లిలో ప్రవేశిద్దామనుకున్నా సమితిఆ ఉద్యోగిని రానీయదు. అటకాయిస్తుంది అని కూడా ఈ అధికారి స్పష్టంచేశారు.

కాని బ్రిటిష్‌వారు మాత్రం శ్రీ షోంబేను ఎలిజబెత్‌విల్లికి చేరుకోవలసిందిగా ఇంకా ప్రార్థిస్తూనే వున్నారు. ఆయన ఎలిజబెత్‌విల్లి చేరుకటారని, చేరుకోవాలని నేను ఇంకా విజ్ఞప్తి చేశారు.

నెల్లూరుజిల్లా పరిషత్ లక్షరూపాయలకు జాతీయరక్షణ బాండ్లను కొనింది. వాటిరసీదులను పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎస్. చంద్రశేఖరరెడ్డి మంత్రి శ్రీ బి. గోపాలరెడ్డికి సమర్పించారు.

అనుకుంటున్నాము అని బ్రిటిష్ విదేశాంగశాఖ అధికారి ఒకరు నిన్న లండన్‌లో ప్రకటించారు.

శ్రీ షోంబే ఇంకా కోల్వేజీలోనే వున్నట్లు లండన్‌లోనివారు భావిస్తున్నారు. అయితే ఆయనతో బ్రిటిష్ అధికారులకు ప్రత్యక్షసంబంధం ఏర్పడలేదని చెబుతున్నారు.

ఈలోగా సమితిసేనలు కటాంగాలో కామిరాకు ఉత్తరంగావున్న కనియామా పట్టణాన్ని నిశ్శబ్దంగావున్నట్లు లియోపోల్డ్‌నుంచి వస్తున్న వార్తలవల్

రాష్ట్రపతి డాక్టరు రాజేంద్రప్రసాద్ ఢిల్లీ 3-వ వేదిక వార్షికోత్సవాలలో వివేకానందహాలును ప్రారంభోత్సవం చేశారు.

మొజాంబిక్ నుంచి భారతీయుల గెంటివేత

కుటుంబాలను వేరు చేస్తూ పోర్చుగల్ ఉత్తర్వు: ఆస్తులు స్వాధీనం

నైరోబి, జనవరి 8

పోర్చుగీసు వలసఅయిన మొజాంబిక్ నుంచి వేలకొలదీ భారతీయులు గెంటివేయ బడుతున్నట్లు, వారి ఆస్థులు, ధనము లాగుకొనబడుతున్నట్లు ఇక్కడి భారత హైకమిషనర్ కార్యాలయం ప్రకటించింది.

భారతీయులకు కొద్దిరోజుల వ్యవధిలో నోటీసులు ఇచ్చి, ఆ వ్యవధిలోగా ప్రయాణం కట్టనివారిని పోర్చుగీసులు ఖైదుల్లో తోస్తున్నట్లుగూడా ఈ ప్రకటన తెలియజేస్తున్నది.

పోర్చుగీసుల ఈ పద్ధతివల్ల తల్లిదండ్రులకు, వారి బిడ్డలు దూరమై పోతున్నారు. పోర్చుగీసు శాసనం ప్రకారం భారతీయులైన తల్లిదండ్రులు పోర్చుగీసు పౌరులుకాదు. వారి బిడ్డలు పోర్చుగీసు పౌరులు. ఈ ఏర్పాటు అక్కడి భారతీయ కుటుంబాలను చిందరవందర చేస్తున్నది.

ఇప్పుడు పోర్చుగీసు అధికారులు నిర్బంధంగా భారతీయుల అస్తులను, ధనధాన్యాలను విరంకుశంగా వశపరచుకుంటున్నారు. అందువల్ల భారతీయులు ఏమీలేనివక్కులై అల్లాడవలసి వస్తున్నది.

లూరెంకో మార్క్వెస్ అనే పట్టణంలో 2 వేలమందికి పైగా భారతీయులకు పోర్చుగీసులు ఇట్లా నోటీసులు ఇచ్చారు. వారిని ఖాళీ చేయించడం భారత అధికారులకు కష్టమై పోతున్నది.

ఇప్పుడు మొజాంబిక్‌నుంచి భారతీయులను ఖాళీ చేయించడంలో బ్రిటిష్-భారత్ నౌకా 'కరాంజా' భారత్‌నౌక 'మజఫరి' లోపడుతున్నాయి.

నదీ గమనంలో గండశిల

పితోర్ఘర్ ప్రాంతంలో కృతక సరస్సు

పితోర్ఘర్, జనవరి 7: పితోర్ఘర్ జిల్లాలోని ఖేలీ అనే గ్రామంవద్ద ధవళానదిలో ఒక పెద్ద గండశిల అడ్డుపడి ఒక పెద్ద సరస్సును సృష్టించినట్లు యిక్కడికి అందిన వార్తలను బట్టి తెలుస్తున్నది.

భారత టిబెట్ సరిహద్దున గల యీ ప్రాంతం భూమిలోకి క్రుంగిపోతున్న మానవలు మూడు సంవత్సరాల క్రిందటనే గోచరించాయి.

బాగా లోతుగాఉన్న యీ సరస్సీరంలోని గ్రామాలు యిప్పుడు మునిగిపోయేటట్లున్నాయని తెలుస్తున్నది.

దేశానికి కీర్తి తెచ్చిన జవాన్లు

కాశ్మీర్ రాజ్యాధిపతి జోహారు

జమ్మూ, జనవరి 7: లడక్ రంగంలో చైనీయులను ఎదిరించి అద్భుతంగా పోరాడిన జమ్మూ కాశ్మీర్ జవాన్లను కాశ్మీర్ సదర్-ఇ-రియాసత్ శ్లాఘించారు.

జవాన్లు తమ సాహసకృత్యాలతో తమ మాతృదేశానికి కీర్తితెచ్చారని యిక్కడికి 50 మైళ్లదూరంలో ఉన్న ఒక సరిహద్దు గ్రామంలో రాష్ట్ర జవాన్లను ఉద్దేశించి ప్రసంగిస్తూ శ్రీ కరణ్ సింగ్ జోహార్లు అర్పించారు.

విశాఖపట్నం ఎరువుల కర్మాగారం

1965-66 లో వుత్పత్తి ప్రారంభం

హైదరాబాద్, జనవరి 8: విశాఖపట్నం ఎరువులకర్మాగారంలో వుత్పత్తి 1965-66 లో ప్రారంభమవుతుందని, కొత్త గూడెం ఫాక్టరీ నిర్మాణము చురుకుగా సాగుతోందని పరిశ్రమలమంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్య చెప్పారు. కొత్తగూడెం ఫర్టిలైజరు కంపెనీ లిమిటెడ్ రిజిస్టరు అయిందన్నారు.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1 Editor: S. Sambhu Prasad. Phone: Madras 22244 & 21747 Hyderabad: 5703.

రక్షణసంఘాలు: కిమ్యూనిష్టులు

విమర్శలకు కేరళ ముఖ్యమంత్రి జవాబు

త్రివేంద్రం, జనవరి 8: కమ్యూనిస్టులకు ప్రజారక్షణసంఘాలలో ప్రాతినిధ్యం ఇవ్వడంవల్ల యుద్ధకృషి సుస్థిరంగా సాగదు గనుకనే వారికి రాష్ట్రరక్షణసంఘంలో ప్రాతినిధ్యం ఇవ్వలేదు అని కేరళ ముఖ్యమంత్రి శ్రీ శంకర్ నేడు రాష్ట్రశాసనసభలో స్పష్టంగా ప్రకటించారు.

ప్రస్తుతం దేశంలో రష్యా కమ్యూనిస్టులు, చైనా కమ్యూనిస్టులు అని రెండు పద్ధతులు కమ్యూనిష్టులు వున్నారుగాని, భారతకమ్యూనిస్టులు అనేవాళ్ళులేరని, దేశానికి చైనాదండయాత్రవల్ల ప్రమాదం ఏర్పడ్డప్పుడుగూడా ఈ కమ్యూనిష్టులు బయటనుంచి ఆ దేశం కోసం చూస్తూ కూర్చున్నారని, అందువల్ల ఈ కమ్యూనిష్టులను అనుమానించడంలో దోషంలేదని శ్రీ శంకర్ అన్నారు.

కమ్యూనిస్టులకు నిజంగా రక్షణ కృషిలో పాల్గొనాలని వుంటే, ఈ సంఘాలలో లేకుండానే పనిచేయవచ్చు. ఈ సంఘాలలో ప్రాతినిధ్యం కోసం గోలచేయవలసిన పనే వుండదు అన్నారు.

అప్పుడు కమ్యూనిస్టు పార్టీ ఉపనాయకుడు శ్రీ అచ్యుత మీనన్ తమ జాతీయ సంఘం తీర్మానాన్ని ఉదహరించి, ముఖ్యమంత్రికి, ఈ తీర్మానం రచ్చవాదాన్ని గూడా బలపరచడం లేదని తెలియదా అని ప్రశ్నించారు.

శ్రీ శంకర్ కమ్యూనిస్టు పార్టీ జాతీయ సంఘం తీర్మానంలో భారత కమ్యూనిస్టులు జాతీయ వైఖరిని అవలంబించగల అవకాశం మనక మనకిగా మాత్రమే వుంది. దానిని అట్లాగే గ్రహించవలసి వుంటుంది.

ఉత్పత్తి పెంపకానికి కృషి

కేంద్ర వ్యవసాయశాఖ కార్యక్రమం

న్యూఢిల్లీ, జనవరి 8: ఉత్పత్తిని అధికం చెయ్యటం కోసమని వివిధ అసాధారణ పథకాలను అమలుచేసే విషయమై కేంద్ర ఆహార వ్యవసాయశాఖ విస్తరణ కార్యక్రమాన్ని రూపొందించింది.

వ్యవసాయానికి పశుగణాభివృద్ధికి కూడా ఈ కార్యక్రమం వర్తిస్తుంది.

కేంద్ర వ్యవసాయశాఖ సహాయమంత్రి డాక్టర్ రామ్ సుభాన్‌సింగ్ నేడు ఇక్కడ విస్తరణ సిబ్బంది సమావేశంలో ప్రసంగిస్తూ ఈ సంగతి తెలియజేశారు.

ఈ సిబ్బంది ఒకవంక వ్యవసాయశాఖ పథకాల రచయితలకు పరిశోధన సంస్థలలోని శాస్త్రవేత్తలకు మధ్య సంబంధం కల్పించడమే కాక వేరొకవంక రైతులతో కూడా సంబంధం ఏర్పరస్తున్నారని ఆయన తెల్పారు.

శక్తివంతమైన లైట్ హౌస్

ద్వారకలో నిర్మాణం: కేంద్రమంత్రిచే ప్రారంభం

జామనగర్, జనవరి 8: ద్వారకసమీపంలో నిర్మింపబడిన అతిశక్తివంతమైన "లైట్ హౌస్"కు కేంద్రనౌకామంత్రి శ్రీ రాజ్ బహదూర్ నేడు ప్రారంభోత్సవం చేశారు.

ఈ లైట్ హౌస్ ఎత్తు 120 అడుగులు. ద్వారకాధీశుని దేవాలయానికి మైలు దూరంలో ఇది నిర్మించబడింది. 20 లక్షల కాండిల్‌పవర్‌గల 3.5 కిలోవాట్ విద్యుద్దీపాన్ని ఇందులో అమర్చారు. దీని ప్రసారం 49 కిలోమీటర్లదాకా మామూలు కాలంలోను 29 కిలోమీటర్లదాకా వానాకాలంలోను కన్పిస్తుంది.

భారత్‌కు అమెరికా ఆయుధ సహాయం

సెనేట్ సభ్యుని వ్యతిరేకత: భారత్‌కు చాంగ్ చైనాకు పోలిక

వాషింగ్టన్, జనవరి 8

భారత్‌కు ఆయుధసహాయం అందజేస్తున్న అమెరికా ప్రభుత్వ సిద్ధాంతాన్ని శ్రీ కెనెడీ డెమాక్రాటిక్ పార్టీకి చెందిన సెనేట్ సభ్యుడు శ్రీ రిచర్డ్ రసెల్ తీవ్రంగా విమర్శించారు.

తాము అధ్యక్షులుగా ఉన్న సెనేట్ సాయుధ సేనలసంఘం భారత్‌కు ఆయుధాలను పంపటం గురించి దర్యాప్తును ప్రారంభించటానికి సన్నాహాలు చేసుకుంటున్నదని వారు తెల్పారు.

భారత్‌కు ఆయుధసహాయం నివ్వటానికి తాము వ్యతిరేకులమని తెల్పుతూ వారు అందుకు కూడుకారణాలు వెల్లడిచేశారు.

1. మళ్లా భారత్, చైనా దేశాల మధ్య సంఘర్షణ చెలరేగితే అమెరికా అధునాత, ఆయుధాలు కమ్యూనిస్టుల చేతిలో పడేప్రమాదం ఉన్నది. కొమింగ్‌టాంగ్ చైనా నాయకుడికి ఆయుధాలను సరఫరాచేసినప్పుడు జరిగిన విధంగానే ఇప్పుడుకూడా జరుగవచ్చును. 2 ప్రధాని శ్రీ నెహ్రూ స్నేహాన్ని అమెరికా లెక్కపెట్టుకోవటానికి వీల్లేదు 3. సెంటో, సీటో వగైరాలనుండి చైనాపొలగటానికి పాకిస్తాన్ పాల్పడవచ్చునని పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్ సూచించి ఉన్నారు. ఈ తరుణంలో వారిని రెచ్చగొట్టటం అవివేకం.

పెక్కుమంది కాంగ్రెసు సభ్యులమద్దతు తమకున్నట్టు శ్రీ రసెల్ తెల్పారు. భారత దేశం పట్ల సదా అవిశ్వాసాన్ని ద్వేషాన్ని ప్రకటిస్తూవచ్చిన సభ్యులను వారు ఉద్దేశించి ఉంటారని పరిశీలకులు భావిస్తున్నారు.

రాజమండ్రిలో శ్రీ గోపాలరెడ్డి

రాజమండ్రి, జనవరి 7: భారతప్రభుత్వ సమాచారశాఖామంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, నిన్న నిక్కడ, స్వర్గీయ కవి సార్వభౌములు శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిలవారి గృహమునకేగి-వారి కుటుంబంవారిని పరామర్శించారు.

తర్వాత కైలాసనాసి కందుకూరి వీరేశలింగం పంతులుగారి ఆనందోద్యాన వనమువకేగి-వీరేశలింగం దంపతులు సమాధులపై పూలమాలలు వుంచి అంజలి ఘటించారు.

(స్వ. వి.)

పాక్-భారత్‌లు సహకరిస్తేనే ప్రపంచవిపణిలో స్థానం

పాక్ వాణిజ్యమంత్రి హెచ్చరిక: వస్త్రవ్యాపారంలో భారత్‌తో పోటీ

కలకత్తా, జనవరి 8: భారత పాకిస్తాన్ దేశాలు రెండూ వ్యాపారంలో సహకరించాలనీ, ఆ సహకారంలేక పోతే ప్రపంచమార్కెట్‌లో ఉభయ దేశాలు నిలువలేవనీ పాకిస్తాన్ వాణిజ్యమంత్రి శ్రీ షహీదుద్ జమాన్ నేడు ఇక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ సూచించారు.

శ్రీ షహీదుద్‌జమాన్ ఢాక్కానుంచి ఖట్మాండూకు బయలుదేరివెడుతూ ఇక్కడకు వచ్చారు.

పాకిస్తాన్‌నుంచి చేపల రవాణా గూర్చి ప్రశ్నించగా, భారతదేశానికి సాధ్యమైనంత ఎక్కువ పరిమాణంలో చేపలు రవాణా చెయ్యాలని తమదేశం ఆశిస్తోందని ఆయన తెలియజేశారు.

భారతదేశానికి న్యాయమైన జనము ఏ పరిమాణంలో కావాలన్నా తమదేశం అమ్మగలదని శ్రీ షహీదుద్జమాన్ చెప్పారు. భారతదేశం జనసమారు సరుకులు అంత న్యాయమైనవి కావనీ అందుకనే ప్రపంచ మార్కెట్‌లో మంచి ధర రావటంలేదనీ అన్నారు.

పాకిస్తాన్‌లో వస్త్రోత్పత్తి 50% పెరగటంతో, మిగులు వస్త్రానికి విదేశీమార్కెట్లు వెతుక్కోవలసి ఉంటుందన్నారు. "ఈ సందర్భంలో భారతదేశంమీద ఆధారపడేవారమేకాని, మాదేశంతో వాణిజ్యం చెయ్యడానికి అదిలో భారతదేశం నిరాకరించినందువల్ల, ప్రపంచ మార్కెట్‌లో వ్యాపారస్తులంకాక తప్పిందికాదు" అని ఆయన వివరించారు.

కాశ్మీర్ సమస్యను పరిష్కరించుకునేందుకు ఉభయదేశాలు శాయశక్తులా ప్రయత్నించాలని శ్రీ షహీదుద్‌జమాన్ చెప్పారు. "భారతదేశం చైనాతో తనకుగల వివాదాన్ని శాంతియుతసమాలోచనల ద్వారా పరిష్కరించుకోవాలని నా వ్యక్తిగత అభిప్రాయం" అని ఆయన తెల్పారు.

నేపాల్-పాకిస్తాన్‌ల మధ్య విమానయానాలను ఏర్పాటుచేసే విషయమై ప్రశ్నించగా, "అందుకు సంబంధించిన ఆర్థిక అంశాలను పరిశీలిస్తున్నాము"ని చెప్పారు.

చైనా-పాకిస్తాన్ దేశాల వాణిజ్యాన్ని గూర్చి అడిగిన మరొక ప్రశ్నకు సమాధానం చెబుతూ "మా సరుకులు ప్రపంచంలో ఏ దేశానికైనా సరే అమ్మడానికి సిద్ధంగా ఉన్నా"మని ఆయన తెల్పారు.

శ్రీ షహీదుద్ జమాన్‌కు డమ్ డమ్ విమానాశ్రయంలో కలకత్తాలోని పాకిస్తాన్ డిప్యూటీ హైకమీషనర్ శ్రీ ఎం. ఎ అల్వీ, నేపాలీ కాన్సల్ జనరల్ మేజర్ జ. ఎస్. ధాపా స్వాగతం చెప్పారు.

నేపాల్‌తో వాణిజ్య విస్తరణకు చర్చలు

ఢాక్కా, జనవరి 8: పాకిస్తాన్-నేపాల్ దేశాలమధ్య ప్రస్తుతం అమలులో ఉన్న వాణిజ్య ఒప్పందం క్రింద వ్యాపార నిస్తరణకు అవసరమయ్యే ఎలాంటి సదుపాయాలను గూర్చి చర్చించడానికి పాకిస్తాన్ వాణిజ్య శాఖామంత్రి శ్రీ షహీదుద్ జమాన్ నేటి ఉదయం ఇక్కడ నుంచి కలకత్తా మీదుగా ఖట్మాండూకు బయలుదేరి వెళ్లారు.

ఖట్మాండూలో వారు రెండు రోజులు ఉండవచ్చు.

మద్యనిషేధం పోతే ఆర్థిక ప్రయోజనాలు

ప్రణాళికా సంఘం అంచనా

న్యూఢిల్లీ, జనవరి 7: మద్య నిషేధాన్ని పాక్షికంగానో, పూర్తిగానో అమలు జరిపిన రాష్ట్రాలన్నీ ఆ నిషేధాన్ని తొలగించివట్లయితే ఏటా సుమారు 45-50 కోట్ల రూపాయల సదాయం అధనంగా లభిస్తుందని ప్రణాళికా సంఘం అంచనావేసింది.

ప్రణాళికా సంఘసభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ నేడు ఈ సంగతి వెల్లడిస్తూ, మద్య నిషేధాన్ని రద్దుచేస్తే రు 200 – 300 కోట్లు ఆదాయం వస్తుం దంటూ కొన్ని పత్రికలువేసిన అంచనా అతిశయోక్తే నని తెల్పారు.

మద్యనిషేధం పూర్తిగా గాని, పాక్షికంగా గాని అమలులోని రాష్ట్రాలు ఎక్సైజ్ సన్నుల ద్వారా సుమారు 50 కోట్లు సంపాదిస్తున్నాయన్నారు.

దేశీయాంగమంత్రి సూచనపై త్వరలో జరుగనున్న ముఖ్యమంత్రుల సమావేశం మద్య నిషేధం కార్యక్రమం అమలును కట్టుదిట్టంగా సాగించేందుకు సమిష్టి విధానాన్ని ఒకటి రూపొందించగలదని ఆశిస్తున్నామన్నారు.

కమ్యూన్‌లకు గ్రామదానాలకు సామ్యం

కమ్యూనిస్టునాయకుల ప్రకటన

కలకత్తా, జనవరి 7: ఆచార్య వినోబా భావేను కలుసుకొనివచ్చిన ఇద్దరు కమ్యూనిస్టు నాయకులలో ఒకరికి 'గ్రామదానాలకు కమ్యూన్‌లకు సామ్యం' గోచరించింది. ఆహింసా విధానంలో తమకు విశ్వాసం ఏర్పడిందని మరొకరు చెప్పారు.

కమ్యూనిస్టు నాయకులు శ్రీయుతులు భాబానిసేన్, సోమనాథ్ లహిరీ విన్న బీర్‌చయ్ జిల్లా మల్లార్‌పూర్‌లో భూదానోద్యమ నాయకుణ్ణి కలుసుకున్నారు. సుమారు గంటసేపు చర్చలు జరిపారు.

శ్రీ సేన్ ఈ సమావేశానంతరం విలేఖరులతో మాట్లాడుతూ, తమ చర్చల వల్ల "గ్రామదానాలకు కమ్యూన్లకు సామ్యం" కనిపించిందని తెల్పారు. "గ్రామదానం రక్షణ చర్య"అని కూడా ఆయన అంగీకరించారు.

శ్రీ లహిరీ మాట్లాడుతూ అహింసా విధానంలో తమకు నమ్మకం ఏర్పడిందన్నారు. వినోబాజీ వారించినతీరు, ఆయన తర్కం అందుకు దారితీశాయన్నారు.

భారత్‌కు పశ్చిమదేశాల ఆయుధ సాయం: పాక్ ఆక్రోశం

సీటో, సెంటోలనుంచి తప్పుకుంటుందిట: కార్యదర్శి దెహ్లవీ బెదిరింపు

రోమ్, జనవరి 5: మనిలా (సీటో) పూర్వపు బాగ్దాద్ (సెంటో) సైనిక కూటాలవల్ల ఉపయోగమేమీ లేదని తమకు తోచిన రోజున వాటినుంచి పాకిస్తాన్ వైదొలగుతుందని పాకిస్తాన్ విదేశాంగ వ్యవహారాలశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. కె. దెహ్లవీ, నేడిక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో తెలియజేశారు.

ప్రపంచ రక్షణ వ్యూహాన్ని' దృష్టిలో పెట్టుకొని కొన్ని పాశ్చాత్యదేశాలు, భారత దేశానికి మరి కొంత ఆయుధ సహాయం యివ్వజూస్తున్నందుకు పాకిస్తాన్, వాషింగ్టన్‌లో గొప్ప ఆందోళనను ఘాటిగా వ్యక్తం చేసిందని ఆయన చెప్పారు.

పాశ్చాత్యదేశాలు ఆయుధాలు దూకించటంవల్ల భారతదేశం యుద్ధాన్ని ప్రజ్వలింపజేయగలపనిని దైవాధీనపరిచినట్లు ప్రోత్సహించటం అవుతుందని తాము భయపడుతున్నామన్నారు.

కాశ్మీర్ వివాదాన్ని పరిష్కరించటంలో భారత పాకిస్తాన్ మిత్రులందరూ తమ పలుకుబడిని వినియోగించాలని శ్రీ దెహ్లవీ సూచించారు.

ఇటీవల రావల్పిండిలో జరిగిన భారత పాకిస్తాన్ మంత్రుల చర్చలను ప్రస్తావించి 15 సంవత్సరాల ఉద్రిక్తత రెండురోజుల్లో మాయంకాగలదని అనుకోవటం అవివేకమనీ, ఢిల్లీలో జరుగనున్న చర్చలు మరింత వాస్తవికంగా ఉండగలవని అశిస్తున్నామనీ అన్నారు.

లండన్ సభలో డాంగే ప్రసంగం

పశ్చిమబెంగాల్ కార్మిక కాంగ్రెసు ఆందోళన

కలకత్తా, జనవరి 7: భారత కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎ. డాంగే ఇటీవల లండన్‌లో ఏర్పాటైన ఒక సమావేశంలో "పార్టీలోని పెకింగ్ అభిమానుల వర్గం సాగిస్తున్న దేశ వ్యతిరేకవాదాన్ని ప్రతిధ్వనింపజేశారని" అభివర్ణిస్తూ, భారత కార్మిక సంఘాల కాంగ్రెసు పశ్చిమ బెంగాల్ విభాగం "తీవ్రమైన ఆందోళన" వెల్లడించింది.

"చైనా అధికారులపట్ల పార్టీకల సానుభూతిని" శ్రీ డాంగేవ్యక్తం చేశారని ఆరోపిస్తూ పశ్చిమబెంగాల్ కార్మిక కాంగ్రెసు తాలూకు 85 కార్మికసంఘాల కార్యకర్తలు ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

కొత్తగా కలిగిన ఈ పరిణామం దృష్ట్యా ప్రభుత్వం, కమ్యూనిస్టుపార్టీపట్ల తన విధానాన్ని పునఃపరిశీలించాలని కూడా వీరు విజ్ఞప్తిచేశారు.

NATIONAL DEFENCE GIVE TO LIVE

ఆకాశవాణి వినటానికి మీ ఫిలిప్స్ డీలరువద్దకు వెళ్ళండి



దేశపు ప్రస్తుత క్లిష్ట సమయంలో పరిస్థితుల వాస్తవిక వృత్తాంతము వెంట వెంటనే తెలుసుకోటానికి ప్రతివాడు తహతహలాడుతూంటాడు. కాబట్టే, ఆకాశవాణి వార్తల ప్రసారం తరచుగా ఏర్పరిచింది. ఆకాశవాణి వలన అందజేయబడు వార్తలు, తదితర ప్రోగ్రాములు వినటానికి ఎవరైనాసరే ఫిలిప్స్ డీలర్ల షాపుకు రావచ్చును.

మునుపటికంటె ఎక్కువగా ప్రస్తుతం మీకు రేడియో అవసరం. సదా మీ స్నేహపాత్రుడగు ఫిలిప్స్ డీలరు మీకు సేవనిచ్చుటకు ఎల్లప్పుడు సిద్ధముగా నున్నారు.

PHILIPS ఫిలిప్స్ రేడియో

వదంతులను వినకండి
ధైర్యమును బలపరచండి

JWTPHR 57

'అధికారం పొందిన ఫిలిప్స్ రేడియో వర్తకులు

ఆంధ్ర

చంద్రమోహన్ అండ్ కో, బ్రాంక్‌రోడ్డు, కడప.
సినీ ఆర్ట్ ఎంటర్ ప్రైజెస్,
రేడియో డీలర్లు, మదనపల్లి.
సిటీ ఎంపోరియం,
రేడియో డీలర్లు, తణుకు (వ. గో. జిల్లా)

కె. యస్. కోసిగి అండ్ సన్స్,
టౌన్ బజార్, కర్నూలు.
మాడరన్ ఆటో స్టోర్సు, కాన్వెంట్ వీధి, విజయవాడ.
వైజాగ్ రేడియో కంపెనీ,
మెయిన్ రోడ్డు, విశాఖపట్నం.

సాయినాథన్ అండ్ కో, బ్రాంక్‌రోడ్డు, నెల్లూరు.
వాసవి జనరల్ ట్రేడర్సు,
పోస్టుబాక్సు నెం. 22, తిమ్మంచర్ల (ప.గ) గుంతకల్లు.
విజయ అండ్ కో.
మెయిన్ రోడ్డు, గుంటూరు.

నేషనల్ సౌండ్ ఇంజనీరింగ్ వర్క్సు, మెయిన్ రోడ్డు, కాకినాడ.